SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

"ఆంధ్రపత్రిక" చందా రేట్లు

1-1-1967 నుండి	ఏజంటు ద్వారా రూ. పై.	నేరు ద్వారా రూ. పై.
ఒకసంవత్సరం	44-00	51-00
ఆరు మాసాలు	22-00	25-50
మూడు మాసాలు	11-00	12-75
ఒక మాసం	3-75	4-25

దినపత్రిక 12 పైసలు ఆదివారం సంచిక 15 పైసలు

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER DESOPARAKA K. NAGESWARA RAO పంపుటం 53, సంచిక 283

విజయవాడ, సోమవారం 16-1-1967 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 12 పైసలు

ఆయుర్వేదౌషధములు
శాస్త్రీయముగాను, సమస్తముగాను తయారుచేయు సంస్థ
వేంకటేశ్వర ఆయుర్వేదనిలయము
చింతలూరు.
ఆలమూరు పోస్టు తూర్పుగోదావరిజిల్లా, ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు, ఏజన్సీలు కలవు.
బ్రాంచి:- 501 మింట్ స్ట్రీట్, మద్రాసు-3.

"చైనాలో కల్లోలప్రభావం భారతదేశంపై ఎంతమాత్రం వుండదు"

ప్రధాని ఇందిరాగాంధీ భాష్య

కమ్యూనిస్టులపై ఇందిర విమర్శ

నంబూద్రిపాద్ ఖండన

త్రివేండ్రం, జనవరి 15 : ఆయుధాల కోసం, సైనిక వస్తువులకోసం పాశ్చాత్య దేశాలమీద ఆధారపడటం 'విదేశకరమని' మన రక్షణశక్తి పటిష్టం కావాలంటే కాంగ్రెస్ ప్రస్తుత విధానాలలో మౌలికమైన మార్పులు అవసరమని, అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ నేడిక్కడ అన్నారు.

కేరళ పర్యటన సందర్భంగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తమ పార్టీపై చేసిన ఆరోపణలను ఖండిస్తూ, సామ్రాజ్యవాద వ్యతిరేకత, అన్ని సోషలిస్టు దేశాలతోనే, ఆఫ్రో ఏషియన్ దేశాలతోను స్నేహం, ఇరుగుపొరుగు వారితో ఉన్న వివాదాలు శాంతియుత పరిష్కారం, మన రక్షణ బలాల పటిష్టతకు అవసరమని ఆమె చెప్పారు.

ఇక్కడనుంచి గెలుపొందితే కేరళలో ప్రభుత్వం ఏర్పాటుచేసుకోవిస్తామన్న ప్రధాని ప్రకటనను ప్రస్తావిస్తూ, కేంద్ర నేతృత్వంలో వచ్చిన ఈ మార్పు హర్షణీయమని, కేరళ ప్రజలకు ఇది ఖిజంగా విజయమని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

బేగంపేట విమానాశ్రయంలో విలేకరుల గోష్ఠిలో వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 15 :

ప్రస్తుతం చైనాలో పెద్ద ఎత్తున జరుగుతున్న అలజడి, కల్లోలం యావత్తూ ప్రభావం భారత దేశంపైన ఏ మాత్రమైనా వుంటుందని తాము భావించడంలేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ పేర్కొన్నారు

చైనాలో అల్లర్లవలన భారతదేశంలో అతివాద కమ్యూనిస్టుల దృక్పథంలో ఏదైనా మార్పు సంభవించవచ్చునా? అని ఒక విలేఖరి అడగ్గా "మార్పు వుంటుందని అనుకుంటాను" అని శ్రీమతి ఇందిరాగాంధీ జవాబిచ్చారు.

పత్రికలలో వస్తున్న వార్తలకు మించి తమకు ఎట్టి సమాచారం చైనానుంచి తెలియదని ఇటువంటి సమాచారం సేకరణకు చైనాలో తగినంతమంది భారత గూఢచారులు లేరని ఆమె చెప్పారు.

భారత రక్షణ దళాలలో వీలికలు తేదానికి అతివాద కమ్యూనిస్టులు ప్రయత్నిస్తున్నారని, ఇది తగని పని అని ప్రధానమంత్రి గట్టిగా హెచ్చరించారు. కొచ్చిన్‌నుంచి లక్నో వెడుతూ ఆమె బేగంపేట విమానాశ్రయంలో కొంతసేపు ఆగినప్పుడు విలేఖరులు వేసిన ప్రశ్నలకు జవాబిస్తూ అతివాద కమ్యూనిస్టులు వారి ఎన్నికల ప్రణాళికలో రక్షణ దళాలలో అభిప్రాయ భేదాలున్నట్లు చిత్రించారని చెప్పారు. ఈ విధంగా సైన్యంలో వీలికలు తేలేయడం చాలా దురదృష్టకరమని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు. రక్షణ దళాలలో క్రమశిక్షణపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని పేర్కొంటూ, "ఈ విషయాన్ని మేము జాగ్రత్తగా పరిశీలిస్తున్నాము" అని ప్రధానమంత్రి హెచ్చరించారు.

నిన్న శ్రీమతి గాంధి కన్నూర్‌లో మాట్లాడుతూ అతివాద కమ్యూనిస్టుల ప్రయత్నాలను సూచ్యా చేసిన ప్రస్తావనుగూర్చి విలేఖరులు ఆమె దృష్టికితెచ్చి, దానిని విరించమని కోరగా, ఆమె పై విధంగా చెప్పారు. బ్రిటిష్ పరిపాలన కాలములో సైన్యాధికారులతో విభిన్న దృక్పథాలు, ఉద్దేశాలు ఉండేవనీ, ఇప్పుడులేని సమిపోయిందనీ చెబుతూ భారత రక్షణ దళాలలో ఉన్న క్రమశిక్షణ, దేశభక్తిని, త్యాగశీలాన్నీ ఆమె అభినందించారు.

బేగంపేట విమానాశ్రయంలో ప్రధాన మంత్రి సరిగా ఉదయం 9.30 గంటలకు విమానంనుంచి దిగగానే, ఆమెకు రాష్ట్ర గవర్నరు శ్రీ పట్టం థానుపిళ్ళై, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి స్వాగతం చెప్పారు. ఆర్థికమంత్రి డాక్టర్ వి.కె. చెన్నారెడ్డి, న్యాయశాఖామంత్రి శ్రీ పి.వి. నరసింహారావు, పంచాయితీరాజ్యమంత్రి డాక్టర్ ఎం.ఎస్. లక్ష్మీనరయ్య, రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ వి.బి. రాజు, మేయర్ శ్రీ వీర్ అక్బర్‌అలీఖాన్, ప్రధాన కార్యదర్శి శ్రీ కె.ఎస్. జనంతరావు, ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ.కె. నంబియార్, హైదరాబాద్ జిల్లాకలెక్టరు శ్రీ కె. వాసుదేవరావు ప్రభృతులు విమానాశ్రయానికి వచ్చారు.

సుమారు 45 నిముషాలసేపు విమానాశ్రయంలోఉండి, అనంతరము తిరిగి విమానంలో శ్రీమతి ఇందిరాగాంధి లక్నో వెళ్లారు.

లక్నోలో ఇందిరా గాంధి రాక

లక్నో, జనవరి 15 : ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విమానంమీద నేటి మధ్యాహ్నం ఇక్కడకు వచ్చిన వెంటనే తన స్వంత నియోజకవర్గంలో రెండు రోజుల పర్యటనకుగాను రాయ్‌బరేల్లీ నియోజకవర్గానికి బయలుదేరి వెళ్లారు.

గోవా, డయ్యూ, డామన్‌ల భవిష్యత్ ప్రతిపత్తి నిర్ణయం

—నేడే అభిప్రాయ సేకరణ

పాంజిమ్, జనవరి 15

గోవా భవితవ్యం నిర్ణయించేందుకు తమకు కిలిగిన అవకాశాన్ని వినియోగించుకోనడానికి రేపు జరుగనున్న అభిప్రాయ సేకరణలో 3,88,000 మంది వోటర్లు పాల్గొంటున్నారు నేడు గోవా ప్రశాంతంగావున్నది.

స్వేచ్ఛా భారత దేశంలో విలీనానికిముందు 450 సంవత్సరాలపాటు పోర్చుగీసుల చేలనలో వున్న ఈ 1400 చదరపు మైళ్ళ ప్రాంతం ప్రస్తుతం రెండో కేంద్రపాలిత ప్రాంతంగానే వుండాలా? లేక పొరుగునవున్న మహారాష్ట్రలో విలీనం కావాలా? అన్న విషయాన్ని రేపు వోటర్లు నిర్ణయించుకుంటారు.

అదేవిధంగా 25 లేదా అంతకంటే ఎక్కువ మంది ప్రజలకల మూడోవర్గానికి చెందిన స్వతంత్రులైన డయ్యూ, డామన్‌లు కూడా తమకు చెందివున్న గుజరాత్ రాష్ట్రంలో చేరాలా? వద్దా? అన్నవిషయాన్ని నిర్ణయించుకొంటారు. ఎట్టి సైనిక జోక్యం అవసరం లేకుండా పోర్చుగీసులు బయటికి తరిమి, విడిగా కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పడిన దాద్రా, నాగర్‌హవేలీల ఈ అభిప్రాయ సేకరణలో పాల్గొనలేదు.

రేపు వోటింగ్‌లో పాల్గొనే ప్రతి వోటరుకు, విలీనానికి ప్రాతిపదికం ఏమాత్రం ఆసక్తి గుర్తు, విడిప్రతిపత్తిని కూడా ఆకుల చిహ్నాలతో ఒక బ్యాలట్ పత్రం ఇస్తారు. చాలా రాజకీయ పార్టీలు జరుగుతున్న ప్రచారం నిన్న సాయంకాలంతో పరిసమాప్తి కావడంతో గోవా నేడు ప్రశాంతంగా వుంది.

పాంజిమ్, జనవరి 14 : గోవాలో వోటర్ల సంఖ్య 26 లేదా మంది దాకా పెరిగింది. 1966 నవంబరు 7న ప్రకటించబడిన ఒక వోటర్ల జాబితాలో 362912 మంది ఉన్నారు.

వీరంతా జనవరి 16న ఉదయం 8 గంటలకు అభిప్రాయసేకరణ ప్రకటనపై వోటింగ్‌లో పాల్గొనవలసి ఉన్నది.

—:o:—

సొంతపరంపద్ద దుండగం

ఒకవ్యక్తిని చావగొట్టిన వైనం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15 : విశాఖపట్నం జిల్లాలోని సరసీపట్టణం వాస్తవ్యుడు శ్రీ పి. నాగరాజు అనే వ్యక్తిని సొంతపరంపద్ద శ్రీ బుడ్డియం, మరో 5 గురు కలసి చావగొట్టినట్లు ఇక్కడి పోలీసు కేంద్రానికి వార్త అందింది.

ఈ వార్త అందగానే అక్కడి పోలీసును వేరం జరిగిన స్థలానికి హుటాహుటీ వెళ్లి అనుమానం ఉన్నవారందరిని అరెస్టుచేసి వారి మీద నేరం రిజిస్టరుచేశారు.

దర్యాప్తు పూర్తి అయిందాకా వారందరిని పోలీసు రిమాండుకు పంపారు.

చవాన్ సభకు కటకహార్ విద్యార్థుల వ్యతిరేకత

నల్లజెండాలతో ప్రదర్శన

కటకహార్, జనవరి 15: బీహారు ముఖ్యమంత్రి శ్రీ చవాన్, బిహార్ పబ్లిక్‌వర్క్స్‌మంత్రి శ్రీ ఆర్. పి. సింగ్‌లు ప్రసంగించే బహిరంగ సభకు హాజరుకాబోదమని ప్రజలను కోరుతూ పెక్కుమంది విద్యార్థులు నల్ల బాడ్జీలు, జెండాలు ధరించి నిన్న కటిహార్‌పట్టణంలో వూరేగింపు జరిపారు. ఆ సభ నేడు జరుగవలసి ఉంది.

శ్రీ చవాన్ బిహార్ పర్యటన నిన్న రద్దు చేయబడింది.

పట్నాలో పోలీసులు జరిపిన కాల్పులపై న్యాయవిచారణ జరపాలని కోరుతూ కూడా ప్రదర్శకులు నినాదాలు చేశారు.

చైనా ఎర్రసైన్యంలో చీలికలు

తిరిగి ప్రధానిగా ఇందిరాగాంధీ

అతుల్యఘోష్ మద్దతు

బిలాస్‌పూర్, జనవరి 15 : సార్వత్రిక ఎన్నికల తర్వాత శ్రీమతి ఇందిరాగాంధి ప్రధాన మంత్రిగా కొనసాగాలని తాము అఖిలభారత కాంగ్రెసు సంఘం కోశాధికారి శ్రీ అతుల్యఘోష్ నిన్న ఇక్కడ అన్నారు.

సార్వత్రిక ఎన్నికల తర్వాత ప్రధాని పదవికి తాము శ్రీమతి ఇందిరనే బలపరుస్తామని శ్రీ కనాన్ ప్రతికావిలేఖరులతో చెప్పి పట్నం వచ్చిన వార్తపై వ్యాఖ్యానిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

అందరూ ఆమెనే బలపరుస్తున్నారని, అయితే పోటీచేయటం, చేయకపోవటం ఆమె కోరికలు ఆమెకు సంబంధించిన వ్యవహారమని శ్రీ అతుల్యఘోష్ అన్నారు.

ఈ సారి రాజులకు, పెద్ద పెద్ద వ్యాపారవేత్తలకు కాంగ్రెసు అభ్యర్థులకు ఇవ్వబడిన పన్ను ఆదేశాలను ఖండిస్తూ, వీరి మొత్తం 20 శాతం ఉంటారని ఆయన చెప్పారు. అంతేకాకుండా ఈసారి కాంగ్రెస్ తరఫున పోటీచేస్తున్నవారు ప్రతిష్ఠాలు నిలబెట్టిన వారికన్నా మెరుగైన అభ్యర్థులు అని ఆయన అన్నారు.

హిందూపురం అసెంబ్లీ సీటుకు కాంగ్రెసు అభ్యర్థి

న్యూఢిల్లీ, జనవరి 15 : హిందూపురం అసెంబ్లీ సీటుకు కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ కె. ఆర్. హనుమంతరెడ్డిని నిర్ణయించినట్లు ఎ.ఐ.సి.సి. వారు నేటిరాత్రి ప్రకటించారు.

మావో అనుకూల, వ్యతిరేక వర్గాల సంఘర్షణ: కొంతమంది అరెస్టు

టోక్యో జనవరి 15 :

చైనా ఎర్ర సైన్యంలోని మావో అనుకూల, వ్యతిరేక వర్గాల మధ్య గత మంగళవారం రాత్రి తలెత్తిన సంఘర్షణతో ప్రస్తుతం ఆ దేశంలో కొనసాగుతున్న సాంస్కృతిక విప్లవంలో చైనా ఎర్రసైన్యం జోక్యం ప్రారంభమైందని జపాన్ వార్తాపత్రిక మైనిచిషిమ్‌బిన్ పెకింగ్ విలేఖరి తెలియజేశాడు

మావోకు క్షణమంత్రి శ్రీ లిన్‌పియావోకు అనుకూలురైన సైనికులు కలియు— పెంగ్ (లియుషావో—చీ, పెంగ్‌టెహువాపింగ్) వర్గానికి చెందిన ఎర్ర సైనికులు రహస్య ప్రదేశంపై మంగళవారము రాత్రి ఆకస్మికదాడి జరిపి "పలువురు విప్లవకారులను" అరెస్టుచేసినట్లు ఆ విలేఖరి పంపిన వార్తలు తెలుపుతున్నాయి.

పెకింగు నగరంలోని గోడలపై రెడ్ గార్డులు నేడు అతికించిన వార్తాపత్రికలలోని అంశాలను ఆ విలేఖరి ఉటంకించాడు.

పశ్చిమ చైనాలోని కన్‌మూ రాష్ట్రములో జరిగిన ఈ దాడి జరిగింది. ఈ సందర్భంలో "పలువురు విప్లవకారులను" అరెస్ట్ చేయటంతోపాటు కొన్ని లేఖలు పత్రాలుకూడా స్వాధీనం చేసుకొనటం జరిగిందనికూడా గోడలమీద అతికించబడిన వార్తాపత్రికలు పేర్కొన్నాయి.

"రహస్య ప్రదేశం"అంటే ఏమిటో అనివివరించకపోయినప్పటికీ, బహుశా అది ఎర్రసైన్యం లోని లియు అను కూల వర్గాల వారి రాజకీయ కార్యకలాపాలకు ప్రధాన కార్యాలయం అయి ఉండవచ్చునని పెకింగ్ పత్రిక విలేఖరి తెల్పాడు. నిన్న పెకింగ్ నగరవీధులలోవూరేగించబడినవారుఆ "రహస్య ప్రదేశం"లో అరెస్ట్ చేయబడినవారే అయి ఉండవచ్చునికూడా ఆయన పేర్కొన్నాడు.

పెకింగ్‌నగరంలో ఉన్న ఇతర జపాన్ పత్రికా విలేఖరులు కూడా ఇలాంటి వార్తలే పంపారు.

"సాంస్కృతిక విప్లవం"లో ఎర్రసైన్యం జోక్యం కల్పించుకొనటం గణనీయమైన పరిణామంగా జపాన్ పత్రికావిలేఖరులు తెలియజేశారు. మావో అనుకూలురు ప్రభుత్వాధినేత లియుషావోపై, పార్టీ ప్రధాన కార్యదర్శి టెంగ్‌సియావోపింగ్‌లకు వ్యతిరేకంగా ప్రస్తుతం కొనసాగిస్తున్న ఉద్యమాన్ని మరింత కట్టుదిట్టంగానిగూఢచారి చదువికోసంతనిత్తులుగా వున్నట్లు కనిపిస్తున్నారు.

పోటీ విప్లవంద్వారా, పార్టీ ప్రభుత్వ నాయకులను కుట్టుముట్టడమే మావో వ్యూహంగా కనిపిస్తున్నది. ప్రచార సాధనాలను హస్తగతం చేసుకున్నట్లు ప్రభుత్వాన్ని విధ్వంసం చేయటం ఈ వ్యూహంలో భాగం.

రెడ్‌గార్డులు నేడు పెకింగ్ రేడియోను స్వాధీనం చేసుకొనడాన్ని ఇందుకు ఒక ఉదాహరణగా పేర్కొనవచ్చును. పెకింగ్ రేడియో, పీపుల్స్ రాన్సీ నేడు రెడ్‌గార్డుల అజమాయిషీలో జరిగాయి.

రెడ్‌గార్డులు షాంఘైలోని రేడియో కార్యాలయాన్ని విద్యుత్ కేంద్రాన్నికూడా స్వాధీనం చేసుకున్నట్లుకూడా పెకింగ్‌లోని జపాన్ పత్రికావిలేఖరులు తెలియజేశారు.

మావోదే పైచేయి

హాంగ్‌కాంగ్, జనవరి 15 : ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ సంఘర్షణలో, బహుశా రాజీ ద్వారా కమ్యూనిస్టు నాయకుడు మావో సెటుంగ్ తన స్థానాన్ని పటిష్ఠం చేసుకొంటున్నట్లు చైనా నుంచి వచ్చినవార్తలు సూచిస్తున్నవి.

అతివాదులు, మధ్య మార్గాన్ని అవలంబించే అన్నులను సంఘటితం చేయాలని తాను ఎల్లప్పుడూ వాంఛిస్తున్నట్లు మావో సెటుంగ్ చెప్పినట్లుగా నిన్న పెకింగ్‌లో పోస్టర్లు అతికించినట్లు పెకింగ్‌లో రాయిటర్ విలేఖరి తెలియజేశారు.

పొరపాట్లు లేసిన వ్యక్తులను తొలగించ ప్రజల పర్యవేక్షణలో వుంచాలని రోజూ ఉంటాని మావో సెటుంగ్ అంటూ లలో క్రితం పార్టీ, కేంద్ర సంఘాలకు చెందిన సాంస్కృతిక విప్లవ సంఘాలు చెప్పినట్లు తెలుస్తున్నది.

గత నవంబర్ కాలంగా చైనాలో తీవ్రంగా సాగిన సాంస్కృతిక విప్లవం తన అతి తీవ్ర వాదాలలో కొన్నింటిని వదులుకొన వచ్చునన్నది ఇది సూచిస్తున్నదని కొందరు పెకింగ్ పరిశీలకులు భావిస్తున్నారు. 1958 తర్వాత మొదటి సారిగా పార్టీ మహాసభ 1967లో తగిన సమయంలో జరగవచ్చునని పార్టీ నాయకులకు మావో గత ఆగస్టులో సూచించినట్లు చెకోస్లావాకియా విలేఖరి వార్త వల్ల, నిన్న పెకింగ్‌లో పంచి పెట్టిభాన కరపత్రాలవల్ల తెలుస్తున్నది.

రెడ్ గార్డులు, కార్మికులు ప్రస్తుతం సాగిస్తున్న రక్తపాతపు చర్యలను విరమించాలని మావోసెటుంగ్ భార్య చియాంగ్‌చింగ్ విజ్ఞప్తి చేసినట్లు పోస్టర్లు కాంటన్‌లో కనిపించినవని దక్షిణ చైనా మార్నింగ్ పోస్ట్ నేడు తెలిపింది.

ఈ ఉత్సర్వులను కనుక పాటించినట్లయితే వర్గాలను సంస్కరించడం జరుగుతుందని, యువకులను కాల్చి వేయడం జరుగుతుందని కూడా ఈ పోస్టర్లలో హెచ్చరించబడినట్లు కాంటన్ నుంచి వచ్చిన ఒక వ్యక్తి తెలియజేశారు.

"కేంద్ర, రాష్ట్రప్రభుత్వోద్యోగుల భత్యంలో వ్యత్యాసంతగదు"

ప్రధాని అంగీకారం: అయితే ఉనరులను దృష్టిలో పెట్టుకోవాలని వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 15 :

ప్రస్తుతం దేశంలో పలు రాష్ట్రాలలో జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సందోళనపై ఇక్కడి విలేఖరులు వేసిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, కేంద్ర ప్రభుత్వోద్యోగులకు లభించే కరువుభత్యానికి, రాష్ట్రప్రభుత్వోద్యోగుల కరువుభత్యానికిమధ్య వ్యత్యాసాలు వుండరాదన్న విషయాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అంగీకరించారు

"అయితే ఈ విషయాలను దూరదృష్టితో పరిశీలించవలసి ఉన్నది. ఇది ఒక్కసారిగా జరిగే పనికాదు" అని ఆమె వివరించారు. ధరలు పెరిగికొద్దీ కరువుభత్యం పెంచడం, కరువుభత్యం పెరిగితే ధరలు పెరిగిపోవడంతో, కరువుభత్యం పెంచాలన్న కోరికలకు అంతులేకుండా పోతున్నదనీ ఈ విషమపరిస్థితిని నివారించడానికి కొంత సమయం పడుతుందని ప్రధానమంత్రి చెప్పారు. బెంగాల్, మద్రాసు, మహారాష్ట్ర వంటి కొన్ని రాష్ట్రాలు కేంద్ర కరువుభత్యంతో సమానంగా తమ తమ ఉద్యోగుల కరువుభత్యాన్ని పెంచగా, మిగిలిన రాష్ట్రాలలో అలా జరుగకపోవడం అన్యాయంకాదా ? అని ఒక విలేఖరి ప్రశ్నించారు.

ఇందుకు ఆమె జవాబిస్తూ ఆర్థికవనరుల పరిస్థితి ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క విధంగా ఉంటుందన్నారు. కరువుభత్యం పెంపుదల వారి వారి ఆర్థిక పరిస్థితిపై ఆధారపడి ఉంటుందనీ, ఆర్థికంగా వెనుకబడి ఉన్న రాష్ట్రములకు సహాయం చేద్దామన్నా, కేంద్రప్రభుత్వ ఆర్థిక పరిస్థితికూడా ఏమీ బలంగాలేదని చెప్పారు. ఏమయినప్పటికీ ఈ విషయాన్ని గజేంద్రగడ్కర్ సంఘం పరిశీలిస్తున్నదనికూడా ప్రధానమంత్రి చెప్పారు.

ఉద్యోగులు ఎన్నికలముందు ఈ విధంగా తిడిచేయటం న్యాయంకాదనీ, తమ ఆందోళనను విరమించి, దేశంలో ప్రశాంతి పరిస్థితులు కల్పించాలనీ, ఆమె ఉద్యోగులకు విజ్ఞప్తిచేశారు. 'పత్రికలేసే, బెదరు చిత్ర దువలనమలు జరుగుతాయని నేనుకోను' అనికూడా ఆమె అన్నారు.

ఉద్యోగులు రెండు సంవత్సరాలుగా ఈ కోరికలను కోరుతున్నప్పటికీ, ఈ రెండు సంవత్సరాలు దేశం ఎటువంటి గడ్డు సమస్యలను ఎదుర్కొంటున్నదో, ప్రస్తుతం దేశంలో ఉన్న పరిస్థితి ఏమిటో ఒకసారి ఆలోచించాలనిఆమె అన్నారు. ఇతర దేశాలనుండి తన ఆర్థిక పరిస్థితిని గట్టిపరచుకుని, తదనంతరం ఇతర సౌకర్యాలకు కృషిచేయగా. భారతదేశం ప్రారంభంలోనే వ్యక్తిగత అభివృద్ధి కోసం పోరాడవలసి వచ్చిందనీ, ఆ తరువాతనే దేశ ఆర్థిక అభివృద్ధిపట్ల మనం దృష్టి మరల్చగలిగామనీ, ఆర్థికంగా దేశం కోలుకోడానికి కొంత కాలం అవసరమనీ శ్రీమతి గాంధి వివరించారు.

కొత్తప్రధాని ఎవరు? సిండికేట్ వైఖరి

ఎస్. కె. పాటిల్ వివరణ: దేశంలో రెండు పార్టీల వ్యవస్థ ఏర్పడాలని సూచన

న్యూఢిల్లీ, జనవరి 15 :

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజు కూడా "సిండికేట్"లో ఉన్నారనీ, కొత్త ప్రధాని మంత్రిని ఎన్నుకోవడంలో అది "ఇతమిత్థమైన" పాత్ర నిర్వహించగలదనీ రైల్వేల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ తెల్పారు.

ఈమధ్య ఎన్నికల అనంతరము కేంద్రంలో కాంగ్రెసుపార్టీ మెజారిటీ తగ్గుతుందని తాము బొంబాయిలో భవిష్యత్ చేసిన ప్రకటనను యు.ఎన్.ఐ. విలేఖరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వివరించారు. ఈశాన్య బొంబాయి నియోజకవర్గంనుంచి పోటీచేయు శ్రీకృష్ణమీనన్‌కు టిక్కెట్టు ఎందుకు ఇవ్వలేదోకూడా తెల్పారు.

శ్రీమతి ఇందిరాగాంధి మళ్లీ ప్రధాన మంత్రి కావాలంటూ శ్రీ వై.బి. చవాన్ తమ అభిమతం మాచిచారని చెప్పగా, అవిషయమై తమ అభిప్రాయాన్నిగూర్చి చర్చించడానికి శ్రీ పాటిల్ నిరాకరించారు.

శ్రీ పాటిల్ యు.ఎన్.ఐ. విలేఖరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ దిగువ ప్రశ్నలకు ప్రత్యుత్తరాలు ఇచ్చారు :

ప్రశ్న : కాంగ్రెసుపార్టీ తమ సీట్లను 25 శాతం మేరకు కోల్పోతుందని కొన్ని రోజుల క్రితం మీరు అన్నారు. ఇప్పటికీ మీ అభిప్రాయం అదేనా ?

సమాధానం : అది స్థూలంగా చేసిన వ్యాఖ్య. ఇప్పుడు లోక్‌సభలో కాంగ్రెసుపార్టీకి గల బలం 375 నుంచి 300 లకు తగ్గుతుందని నేను స్థూలంగా అంచనావేశాను.

అప్పటికీ తగ్గుదల 25 శాతం ఉండదు. నేను ఈ వ్యాఖ్యచేసినప్పుడు కేరళ మినహా ఇతర రాష్ట్రాలు నా దృష్టిలో లేవు. నేను అప్పుడు అప్పటివిషయాలు వివరిస్తాను. కాంగ్రెసు చాలా కాలంనుంచి అధికారంలో ఉంది. ప్రజాస్వామ్యంలో ఒకే పార్టీ దీర్ఘకాలం అధికారంలో ఉండడం ఎవరికీ క్షేమం ఉండదు. ఈ భావమే మెజారిటీలు తగ్గడానికి దారి తీస్తుంది. ప్రజాస్వామ్యం కట్టుదిట్టంగా పనిచెయ్యాలంటే అధికారపక్షాలు మారుతూ ఉండాలని నా అభిప్రాయం. రెండు పార్టీల వ్యవస్థను ఏర్పరచుకుంటేతప్ప దురదృష్టవశాత్తు భారతదేశంలోకొంతకాలముపట్టదు. ఇది సాధ్యం కాదు. నిజానికి అమెరికా, బ్రిటన్‌వంటి ప్రజాస్వామికదేశాలలోకూడా లాంటి రెండు పార్టీల వ్యవస్థ ఏర్పడడానికి చాలాకాలం పట్టింది. అది 20 సంవత్సరాలలో ఇక్కడ జరగాలని మనం ఆశించే వీలులేదు. కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా కొన్ని ప్రజాస్వామిక పక్షాలు రావాలి. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలనే భావంతో నేను ఈ మాట అంటున్నాను.

ప్రశ్న : భారతదేశంలో రెండు పార్టీల వ్యవస్థ ఏర్పడానికి ఎంతకాలం పడుతుందని మీరు అనుకుంటున్నారు ?

సమాధానం : ఒక దశాబ్దానికి పైగా పడుతుంది. అయితే దేశంలో ప్రజాస్వామిక పక్షాలు అభివృద్ధిచెందుతున్నందానికి ఇతోధికంగా

(మిగిలా 3 వ పేజీలో)

ఎస్.ఎం. జెనర్జీ అరెస్ట్

బొంబాయి, జనవరి 15 : అత్యవసర చట్టం క్రింద పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్.ఎం. జెనర్జీని నిన్న ఇక్కడ అరెస్టు చేశారు.

522 కోట్ల పెట్టుబడితో రాష్ట్ర ప్రణాళిక ఖరారు

రు 280 కోట్ల మేరకు కేంద్రం సహాయం

న్యూఢిల్లీ, జనవరి 15 :

ఆంధ్రప్రదేశ్ నాల్గవ ప్రణాళికను 522 కోట్ల రూపాయల పెట్టుబడితో కేంద్రం ఖరారు చేసింది మొత్తం పెట్టుబడిలో 280 కోట్ల రూపాయల మేరకు కేంద్రం సహాయం చేస్తుంది.

పశ్చిమ బెంగాల్ తప్ప మిగతా అన్ని రాష్ట్రాల ప్రణాళిక పెట్టుబడులను కేంద్రం ఖరారు చేసింది. అక్టోబర్ మాసం నుంచి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు, ప్రణాళికా సంఘానికి మధ్య జరిగిన చర్చల అనంతరం మొత్తం 6533 కోట్ల రూపాయల మేరకు వివిధ రాష్ట్రాల ప్రణాళికలు ఖరారు చేశామని అధికారయుతంగా తెలియజేయబడింది.

హరి శంకరుల ఆరోగ్యం

మరింత క్షీణదశ

కటక్, జనవరి 15: పురీ జగన్నాథుని పరిస్థితి నేడు మరింత క్షీణించిందని, మంచంలో పడుకుని కదలటం ఆయనకు చాలా కష్టంగాఉన్నదని, పైత్యంతోతలత్రిప్పుడుతో బాధపడుతున్నారని, గోవర్ధన పీఠంలోని వారు కరు చెప్పారు.

గోవర్ధన పీఠం కోసంతూ ఆయన నిరాహార దీక్ష ప్రారంభించి నేటికి 57వ రోజు.

లోం, జనవరి 15 : 'టాగోరు' పరిస్థితి దయనీయంగా ఉన్నది. పైత్యం పెరిగి అస్వస్థతకు గురయినట్లు నికోలస్ గ్రూబిల్స్కీ మీడియోలో, అధికారంగా తెలియచేసినట్లు కొని విధించి కర్ఫ్యూను నేడు ఎత్తివేయవచ్చునని భావించినది.

కాంగ్రెసు విజయమునకు ఖద్దరు జండాలు
(రాట్నము ముద్రతో)
ఒక్కొక్క సైజుకు 100 జండాలు ఖరీదు రు. పై.

12'' X 8''	35.00	— 15'' X 10''	45.00
18'' X 12''	65.00	— 27'' X 18''	120.00
36'' X 24''	175.00	— 45'' X 30''	250.00

ఆర్డర్లు క్రమం ప్రకారం జండాలు సప్లయి చేయబడును.
ఆర్డరుతో రు. 25/— అడ్వాన్సు.
బెంగాల్ ఖద్దరు సిల్కు, పాంటూరు, శ్రీకాకుళం, తిరుపూరు, పల్నాడు, మొదలైన అన్నిరకముల ఖద్దరు హోల్‌సేల్, రిటైలుగా సప్లయి చేయబడును.
బెంగాల్ సిల్కు అండ్ పల్నాడు ఖద్దరు స్టోర్సు.
గుంటూరు 2
శ్రీ శ్రీనివాస ఖాదీ మండలి. గుంటూరు 1.
(జిన్నా టవరు పక్క)

నేడే చూడండి
ఏవిఎమ్ ప్రొడక్షన్స్
భక్త పోతన
ఈస్మన్ కలర్
దర్శకత్వం : లత్వ నారాయణమూర్తి • నవయుగ రిలీజ్
AVM PRODUCTIONS

ప్రధాన మంత్రి జాతీయ సహాయక నిధికి విరాళ మివ్వండి
తపాలా, రైల్వే, విమాన రవాణా ఖర్చులు చెల్లించవలసిన అవసరం లేదు. ఆదాయపన్ను కష్టమ్సు రాయితీలు వుంటాయి.

వైద్యము

గొప్పహోమియోపతి వంద్య మంది పొందు ద్వారా ఉన్నత M.D.H.Diploma పొంది, మళ్లీ తంగడపండి. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి. Premier Homoeopathic Medical College, 1222, Sector 22B Chandigarh

ఇంగ్లీషు పుస్తకములు

How to Speak & Write Correctly 240 పేజీలు రు. 3/— పోస్టేజి అదనం A. S. MONEY & CO., (A. P) 24 Veerasami Pillai St., Madras-1



యలమంచిలి ఉషశ్రీ

కీయమైన ప్రసంగాత్మకములు

పింగళి కోలరిన్ సెక్షన్ ఆఫీసర్ యలమంచిలి కుటుంబరావు జ్ఞాపకార్థం బినీంద్రితీయ వుస్తకం రి12-1-67 సాయంత్రం రాలి క్రింద పడి రాలి పోయింది.

చిన్నారి నీ చిన్నారిచేష్టలు, మాటలు విన్న, కన్న బంధు మిత్రులను దుఃఖ సాగరాన ముంచేరలేకున్న నీ తల్లిదండ్రులు, మమ్మా, నీ దివ్యస్మృతులతో అనుసంధించు. — నీ వేణుగోపాల

దక్షిణ రైల్వే
నోటిఫికేషన్

తాంబరము—మద్రాసు బీచ్ ఎలెక్ట్రికల్ మార్గములను DC నుండి AC మార్గముగా మార్పు చేయబడినందున, 16—1—67 తేదీ నుండి రైళ్ల రాకపోకలలో యీ క్రింద వివరించిన మార్పులు అమలుకు వచ్చును.

1. రద్దు చేయబడిన రైళ్లు

నెం. 82	నెం. 884		నెం. 81	నెం. 883
గం. ని.			గం. ని.	గం. ని.
8—46	9—15	పోక తాంబరం	రాక 18—06	18—57
9—41	10—10	రాక మద్రాస్ బీచ్	పోక 17—12	18—03

2. మామూలు దినముల బండ్ల వేళల్లో మార్పులు

లోకల్ రైళ్లు

రైలు నెంబరు	పోక తాంబరం వేళలు ప్రస్తుతము	పోక తాంబరం వేళలు 16—1—67నుండి	రాక మద్రాస్ బీచ్ వేళలు ప్రస్తుతము	రాక మద్రాస్ బీచ్ వేళలు 16—1—67నుండి
	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.
E. 46	08—11	08—13	09 09	09—07
E. 48	08—20	08—22	09—14	09—16
E. 60	09—24	09—20	10—18	10—14
E. 62	09 35	09—30	10—29	10—24
E. 64	09—45	09—41	10—39	10—35
E. 66	09—55	09—52	10—49	10—46
E. 68	10—05	10—03	10—59	10—57
E. 134	15—37	15—41	16—35	16—35
E. 162	17—53	17—57	18—51	18—51

డాక్ రైళ్లు

	పోక మద్రాస్ బీచ్ ప్రస్తుతము	పోక మద్రాస్ బీచ్ 16—1—67నుండి	పోక తాంబరం ప్రస్తుతము	పోక తాంబరం 16—1—67నుండి
	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.
E. 56	10—05	10—07	11—03	11—01
E. 129	16—40	16—42	17—38	17—36
E. 135	17—07	17—09	18—01	18—03
E. 159	19—12	19—14	20—10	20—08

3. పైన తెలిపిన మార్పుల వలన 616 నెంబరు తాంబరం—మద్రాసు బీచ్ పసంజరు వేళలు కొద్దిగా మార్పు చేయబడును. గాన సదరు బండి, మద్రాసు ఎగ్మూరు స్టేషన్ మధ్య యీ క్రింది వేళల ప్రకారము నడుపబడును.

స్టేషన్		గం. ని.
మద్రాస్ ఎగ్మూరు	పోక	10—16
మద్రాస్ పార్కు	పోక	10—20
మద్రాస్ పోర్టు	పోక	10—24
మద్రాస్ బీచ్	రాక	10—28

మార్గ మధ్యములోని స్టేషనులకు రైళ్ల రాకపోకల వేళల వివరములను ఆయా స్టేషన్ మాస్టర్ల వద్దగి తెలిసికొనవచ్చును.

మద్రాసు తేది 11—1—67. } చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు.

దక్షిణ మధ్య రైల్వే
నోటీసు

చీరాల స్టేషను ప్లాట్‌ఫారంపై పలహారశాల, పానీయములు మొదలగు వి. కయించుటకు వార్షిక రుసుము రు. 1,500/— చొప్పున మూడు ఏండ్ల పాటు ప్లాట్‌ఫారం స్టాల్ కాంట్రాక్టు పొందుటకు అభిలషించగల వారు పొందిన హోటల్ యజమానులనుండి ఈ క్రింది సంతకపుదారునికి 25—1—1967 తేదీ, ఆరోగా చేరునట్లు దరఖాస్తులు కోరడమైనవి. లైసెన్సు రుసుము కాకుండా సెక్యూరిటీ డిపాజిట్ రూ. 15/— పంపించవలయును. మరి ఇతర వివరములు చీరాల స్టేషన్ మాస్టర్ వద్దనుండి పొందగలరు.

డివిజనల్ సూపరింటెండెంట్,
(కమర్షియల్)
ఆఫీస్ ఆఫ్ ది డివిజనల్ సూపరింటెండెంట్, మర్చెంట్స్, విజయవాడ, తేది 10—1—67

చీరాల మునిసిపాలిటీ
టెండరు నోటీసు

23—1—1967వ తేదీ సాయంత్రము 4—00 గంటల వరకు ఈ దిగువ పేర్కొనిన పనులకు సంబంధించిన సీల్డు టెండర్లు శ్రీ సెక్రటరీ అండ్ స్పెషల్ ఆఫీసరు గారిచే గాని వారిచే అనుమతి పొందిన వారిచే గాని తీసికొనబడి అవి ఆ రోజు సాయంత్రము 4.05 నిమిషములకు పోటరు కాబడిన రిజిష్టరు కాంట్రాక్టర్ల సమక్షమున తెరవబడును. టెండరు షెడ్యూల్సు వారము ఒక్కొక్కటి రు. 10—20 చొప్పున తి. 20—1—67 లోపున సదరు ఖరీదు మున్సిపల్ ట్రెజరీలో చెల్లించి చెలానాను మున్సిపల్ ఇంజనీరుగారి ఆఫీసులో దాఖలు చేసిన వారు తి 21—1—67 తారీఖు 5—00 గంటలలోగా ఇంజనీరు వారి నుండి పొందవచ్చును. పని వివరములు ఆఫీసు పని చేయు కాలమందు మున్సిపల్ ఇంజనీరుగారి ఆఫీసు నుండి తెలిసికొనవచ్చును.

(1) పనిపేరు:— దర్బారు రోడ్డుకు సిమెంటు కాంక్రీటు సర్‌ఫేసింగు చేయుట:—
ఎస్టిమేటు మొత్తం:—రు. 56,833
డిపాజిటు మొత్తం:—రు. 2,842.

(2) బస్సురోడ్డుకు సిమెంటు కాంక్రీటు సర్‌ఫేసింగు చేయుట:—
ఎస్టిమేటు మొత్తం:—రు. 51,150
డిపాజిట్టు మొత్తం:—రు. 2,558

(సం.) యం. వి. సుబ్బారావు
మునిసిపల్ ఇంజనీరు అండ్
సెక్రటరీ అండ్ స్పెషల్ ఆఫీసరు ఇన్‌చార్జి.

అమలాపురం మునిసిపాలిటీ

ఈ దిగువ ఉపన్యాసించిన ఉద్యోగములకు సరైన అర్హతలు కలిగినటువంటి అభ్యర్థులనుండి తి 20—1—1967 తేదీ సాయంకాలము గం. 4—00 లోగా అమలాపురం మునిసిపల్ సెక్రటరీ గారికి అందునట్లుగా అర్జీలు కోరడమైనది.

1. మాతా శిశు సంరక్షణాలయ మెడికల్ ఆఫీసరు గ్రేడు I 1
2. మాతా శిశు సంరక్షణాలయ హెల్త్ విజిటరు. 1
3. హిందీ పండిట్. గ్రేడు II 1
4. టపాసు ప్లానింగు క్లర్కు. 1
5. అప్పరు డివిజను సబ్‌పోస్ట్. 1
6. హోమ్యోపతి డిస్పెన్సరీలో మెడికల్ ఆఫీసరు. 1
ఏ క్వాలిఫికేషన్ ప్రాక్టీసు రు. 1

కె. వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు
మునిసిపల్ సెక్రటరీ మరియు స్పెషల్ ఆఫీసరు.

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సురెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (1956 లైఫ్ ఇన్సురెన్సు కార్పొరేషన్ చట్టం ప్రకారం స్థాపించబడినది.) వారియందలి యూనిట్/ఐ. హెచ్. వో యూనిట్ మద్రాసు—1 వారిచే టి. వి. నదా. నందన్ C/O వినస్ కంపెనీ, విత్తూరు, వారి జీవితంపై యివ్వబడిన 961014 నెంబరు పాలసీ పోయినట్లు నోటీసు వచ్చినందున యీ ప్రకటన తేదీనుండి నెలలోగా ఆక్షేపణలు లేనిచో, సదరు దార్ విలువ చెల్లింపబడును. కె. ఎస్. రామమూర్తి, సీనియర్ డివిజనల్ మేనేజర్, మద్రాస్ 16.1.67.

ధాంగధ్ర కెమికల్ వర్క్స్ లిమిటెడ్
సాహువురం, పి ఓ అరుమిగ నేరి

మాసాలు పరుగ్గా సరఫరా అభివగలమనుమారు 1500 టన్నుల మేలుజాతి జిప్సమ్ అమ్ముటకు "జిప్సమ్ అమ్ముటకు టెండరు" అని కోరుచున్నది. ప్రాయబడిన సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. అమ్మకపు "టన్నుకొన్నట్లే సరియు ఉన్నచోటనే" అనే పద్ధతిపై జరుపబడును. ఈ అమ్మకమునకు సంబంధించిన టెండరు షెడ్యూలు కావలసినవారు ఆఫీసు పని దినములలో నెట్టు ఒకటికి రు 1/— (ఒకరూపాయి మాత్రము) చెల్లించి పొందవచ్చును. టెండరు షెడ్యూలు పోస్టుద్వారా పంపబడదు. ఈ క్రింది సంతకపు దారునికి టెండర్లు 30 జనవరి 1967 తేదీన మధ్యాహ్నము 3 గంటలకు లేక అంతకు నుండునుగా చేరునట్లు పంపగలెరు.

వర్క్స్ మేనేజరు

అధ్యయన సంఘము సుస్థిరమైన ప్రభుత్వం
ప్రధాని ఇందిర ఉద్ఘాటన: సమైక్యంగా పరోగతికి కృషి చేయాలని ఉద్బోధ

న్యూఢిల్లీ, జనవరి 13

దేశాన్ని సాధ్యమైనంతవరకూ స్వయంసమృద్ధమూ, స్వావలంబనాయితమూ చేసేందుకు రూపొందించిన కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడానికి సుస్థిరమూ శక్తివంతమూ అయిన ప్రభుత్వం ఏర్పడటం అత్యావసరమని, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడి పురుద్వాటించారు.

ఇక్కడ కాంగ్రెసు మైదానంలో నేటి సాయంత్రం జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ పురోగతి పథంలో తాత్కాలికమైన చిక్కులు అనివార్యమనీ, అయితే తమకు తమ పార్టీలో పూర్ణ విశ్వాసమున్నదనీ శ్రీమతి ఇందిర అన్నారు. సమైక్యగా నిలబడితే ఈ చిక్కులను ఎదుర్కొనవచ్చునని, కేరళను, దేశమును ముందుకు నడిపించటమే ప్రస్తుతావసరమనీ ఆమె చెప్పారు.

కాంగ్రెసు ఎన్నో విజయాలు సాధించినదనీ ఆమెఅన్నారు. స్వాతంత్ర్యం సాధించటంకోసం పోరాటం సాగించిన కాంగ్రెసు ఇప్పుడు దేశపు ఆర్థిక స్వాతంత్ర్యంకోసం పోరాడుతున్నదనీ, స్వాతంత్ర్య పోరాటం కాలంలో ప్రదర్శించిన త్యాగభావం, ఐక్యత ఇప్పుడు కూడా ఉండటం అవసరమనీ ఆమె ఉద్బోధించారు.

—:o:—

బెల్జియం పౌరులచే భారత్‌కు 50 లక్షల డాలర్ల సహాయం

(బ్రస్సెల్స్, జనవరి 12 భారత్‌తో సంఘీభావానికి సాగించిన ఉద్యమం ఫలితంగా బెల్జియం ప్రభుత్వ, యితర సంస్థలు కలిసి యీతరలకూ 2 కోట్ల 50 లక్షల ఫ్రాంకులు (50 లక్షల డాలర్లు) విలువ చేయగలిగాయి.

భారత్ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకొని, ఈ సొమ్మును బాధితుల్ర్యాకానికి, వీటి పారుదల సౌకర్యాలు కలిగించటానికి ఉపయోగించటం జరుగుతుంది.

—:o:—

మరికొన్ని అసెంబ్లీ స్థానాలకు సంతంత్ర పార్టీ అభ్యర్థులు

విజయవాడ, జనవరి 13 : రాష్ట్ర స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. హనుమంతరావు, ఈ దిగువ అభ్యర్థులు ఆరూ నియోజకవర్గాలనుంచిపోటీచేస్తున్నట్లు ప్రకటించారు.

చిత్తూరుజిల్లా : పేలేరు—శ్రీ వి. రఘునాథరెడ్డి, గుంటూరుజిల్లా : వినుకొండ—శ్రీ ఎ. వెంకటేశ్వర్లు, ప్రత్తిపాడు—శ్రీ మన్నే నాగయ్య, చీరాల—శ్రీ కె. రోశయ్య అభ్యర్థులపై చీరాల నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా శాసనసభకు పోటీచేయడానికి ఆయనను పార్టీ అనుమతించింది.

అనంతపురంజిల్లా : రాయదుర్గం—శ్రీ జె. తిప్పేస్వామి, కర్నూలుజిల్లా : ఆళ్లగడ్డ—డా. కె. ఆర్. వెంకట్రాది, నంద్యాల—శ్రీ పి. మునిరెడ్డి, ఆలూరు—శ్రీ ఎం. ఎరన్న, తుర్పుగోదావరిజిల్లా : రాజమండ్రి—శ్రీ పైడి శేషయ్య, విశాఖపట్టణంజిల్లా : అనకాపల్లి—శ్రీ బి. వీరునాయుడు (గో పాలం), పాయకరావుపేట (ఎస్.సి.)—శ్రీ బి. నాగభూషణం (అరట్లకోట).

—:o:—

రాజ్యాంగరీత్యా దేశమంతటా ఒకేసారి ఎన్నికల జరగాలి
నిపుణుల అభిప్రాయాలు

న్యూఢిల్లీ, జనవరి 12 స్వాతంత్ర్య ఎన్నికలు దేశమంతటా ఒకేసారి జరగాలని, రాజ్యాంగరీత్యా ఏ ప్రాంతంలోను ఎన్నికలు వాయిదా వేయడానికీలులేదని కేంద్రప్రభుత్వానికి సంబంధించిన న్యాయశాస్త్ర నిపుణులు భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

కొన్ని రాష్ట్రాలలో ఎన్నికలు వాయిదా వేయడం అనివార్యం కానున్నన్న విషయం దృష్ట్యా తమ తమ అభిప్రాయాన్ని తెలుపవలసిందిగా నిపుణులను కోరడం జరిగింది.

—:o:—

ఫార్మోజా విమానదళంచే రెండు చైనా విమానాల కూల్చివేత

తైపె, జనవరి 13 : క్వాయెకు ఈశాన్య ప్రాంతంలో నేడు జరిగినయుద్ధంలో చైనా మిగ్ జెట్‌విమానాలను తాము కూల్చివేసినట్లు ఫార్మోజా విమానదళం నేడు ప్రకటించింది. గస్తీ కాస్తున్న నాలుగు ఫార్మోజా విమానాలు 12 చైనా జెట్‌విమానాలతో తలపడినట్లు రక్షణమంత్రిత్వశాఖ ప్రకటించింది. ఈనాలుగు విమానాలు భద్రంగా తమ స్థావరానికి తిరిగి వచ్చినట్లుకూడా తెలియజేసింది.

ఫారత్ పెక్‌లకు ప్రపంచ ఆహార సంస్థ సహాయం

రోమ్, జనవరి 12— ఐక్యరాజ్య సమితి ఆహార, వ్యవసాయ సంస్థకు చెందిన ప్రపంచ ఆహార కార్యక్రమం 1967 అత్యవసర పనులు నుంచి భారత, పాకిస్తాన్‌లకు మరికొంత మేరకు ఆహారధాన్యాలు కేటాయించే విషయం ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ బి. ఆర్. సేన్ పరిశీలిస్తున్నట్టు ఇక్కడ ప్రకటించబడింది.

స్విట్జర్లాండ్ మాజీ రక్షణమంత్రి, అధ్యక్షుడు అయిన శ్రీ పాల్‌హాడెట్ ఈనెలలో ఇటువంటి సహాయం అవసరత గురించి పరిశీలన జరిపిన అనంతరం దాని ప్రతిపాదికపై ఈ కేటాయింపులు జరుగుతాయి.

1966 లో సంప్రదాయ ఆహార కార్యక్రమానికేదైన అత్యవసర నిధుల నుంచి భారత్‌కు 35,400 టన్నులు, పాకిస్తాన్‌కు 15,000 టన్నుల గోధుమను రవాణాకు గత డిసెంబర్‌లో తాను ఉత్తర్వు చేశానని డాక్టర్ సేన్ చెప్పినట్టు ప్రపంచ ఆహారసంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. మరికొంత సహాయానికి విజ్ఞప్తులు అందినవని, 1967 అత్యవసర పనులనుంచి వీటిని ఆదుకోవే విషయం పరిశీలనలో కలదని డాక్టర్ సేన్ చెప్పినట్టు ఈ ప్రకటన వివరించింది.

—:o:—

వ్యవసాయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం

హైదరాబాద్, జనవరి 12 : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయవిశ్వవిద్యాలయం ద్వితీయ స్నాతకోత్సవం జనవరి 28 వ తేదీ శనివారం పాయంకాలం గం. 4—30 లకు రాజేంద్రనగర్‌లోని వ్యవసాయకళాశాల ఆవరణలో జరుగుతుంది.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం స్నాతకోపన్యాసం కావిస్తారు.

కమ్యూనిస్టుల దుష్ప్రచారం విని ప్రజలు మోసపోరాదు
ఉప్పుగల్లు బహిరంగసభలో ముఖ్యమంత్రి హెచ్చరిక

వరంగల్లు, జనవరి 13 :

ప్రత్యేకమైన నాయకత్వం కలిగి కేంద్రంలోను రాష్ట్రాలలోను సుస్థిర ప్రభుత్వాలను నెలకొల్పగల్గిన ఏకైక జాతీయ పక్షం. కాంగ్రెసు అధికారంలోకి తిరిగి రావటం అవశ్యకం; ప్రజలు కమ్యూనిస్టుల దుష్ప్రచారానికి మోసపోకుండా, కాంగ్రెసు అభ్యర్థులనే గెల్పించాలి అని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గత రాత్రి ఘనపూర్ నియోజకవర్గంలోని ఉప్పుగల్లు గ్రామంలో బహిరంగ సభలో మాట్లాడుతూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సభకు శ్రీ ఎన్. యతిరాజారావు అధ్యక్షత వహించారు. పదివేలమంది ప్రజలు పాల్గొనారు. ఈ సభకు చుట్టుపట్ల గ్రామాల నుంచికూడా చాలా మంది వచ్చారు.

కమ్యూనిస్టులకు తంత్రాలకు మోసపోకుండ ముఖ్యమంత్రి గ్రామస్థులకు హెచ్చరిక చేశారు. రోడ్ల నిర్మాణం, గ్రామాల విద్యుదీకరణ మొదలైన పనులలో జాగరూకతగా తీసుకుని పరిస్థితులను స్వార్థానికి ప్రతిపక్షాలు ఉపయోగించుకోటానికి ప్రయత్నిస్తున్నవని ముఖ్యమంత్రి అన్నారు.

బ్రిటిష్, నిజాం పరిపాలనలో దేశంలో 26 వేల గ్రామాలు, వందల పల్లెలు నిర్లక్ష్యం చేయబడినవి. స్వాతంత్ర్య సిద్ధి పిదప ప్రభుత్వం అభివృద్ధి పథకాలను అమలు పరుచుస్తున్నది. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందటానికి కొంతకాలం పట్టవచ్చు అని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

సంభాషణల వైఖరిలో ఒక గంటసేపు చేసిన ప్రసంగంలో, ముఖ్యమంత్రి కమ్యూనిస్టుల విదేశ భక్తిని గురించి చెప్పారు. ప్రజాస్వామ్యంలో మంచి ప్రతిపక్షం అవసరం అని తమ వ్యక్తిగత అభిప్రాయం అని కాంగ్రెసుకు ఒకవేళ వోటమి వీర్చడితే సౌరద్యం వహించగల గట్టి ప్రతిపక్ష పార్టీ ఉండటం మంచిదనీ పేర్కొని, ప్రతిపక్షాల దురదృష్టవశాత్తు, ప్రజలకు, సామాన్యులు పరిస్థితిని మెరుగుచేసే కార్యక్రమం ఇచ్చే స్థితిలో లేవు, అని అన్నారు.

కమ్యూనిస్టుల కుతంత్రాలకు దుష్ప్రచారానికి మోసపోక కాంగ్రెసు అభ్యర్థులను సమర్థంగా గెల్పించాలని, ప్రసంగం అంతంలో ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

—:o:—

ఢిల్లీలో చలిగాలుల వల్ల 10 మంది మృతి

న్యూఢిల్లీ, జనవరి 13 : తీవ్రమైన చలి గాలులవల్ల ఢిల్లీలో ఇంతవరకు 10 మంది చనిపోయారు. ఈ చలి తీవ్రత ఇంకా మరికొద్ది రోజులు ఉంటుందని వాతావరణ పరిశోధనా కార్యాలయం ప్రతినిధి చెప్పారు.

ప్రజాస్వామ్యపరిఢవిల్లుతకై పత్రికల అభివృద్ధి
'సమాచార భారతి' వార్తా సంస్థ ప్రారంభిస్తూ దేశీయాంగమంత్రి చవాన్ అభిప్రాయం

న్యూఢిల్లీ, జనవరి 12 : దేశంలో ప్రజాస్వామ్యం పటిష్టం కావడానికి ప్రజల భాషలలో పత్రికారచన, వార్తాపత్రికల అభివృద్ధికి తోడ్పడం అత్యావసరమని, దేశీయాంగమంత్రి శ్రీ చవాన్ నేడిక్కడ అన్నారు.

నూతనంగా రూపొందించిన బహుభాషా వార్తాసంస్థ 'సమాచార భారతి' ప్రారంభోత్సవంచేస్తూ, భారతీయభాషా వార్తాపత్రికల చరిత్రలో ఈ వార్తాసంస్థ ప్రారంభం ఒక నూతనాధ్యాయానికి నాందివలుకుతున్నదని ఆయన చెప్పారు. వార్తాపత్రికలకు ఎంతగానో సేవచేయగల ఈ సంస్థ ఆవిర్భావం తమకెంతో ఆనందం కలిగిస్తున్నదని ఆయన అన్నారు.

వార్తాసంస్థ విజయవంతం కావాలని కోరుతూ, రాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని ఇందిరాగాంధి, ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు, యితర జాతీయ నాయకుల సందేశాలు వచ్చాయి.

ఈ వార్తాసంస్థ స్వేచ్ఛాయుతంగా పనిచేస్తుందని, సంస్థ డైరెక్టర్లబోర్డు అధ్యక్షులయిన శ్రీ ఆయుష్ సకాశ్ నారాయణ్ సేనేజాగు ఎడిటర్ అయిన లాలా ఫిరోజ్‌చంద్ చెప్పారు.

—:o:—

పశ్చిమగోదావరి జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన

ఏలూరు, జనవరి 13 : పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కమ్ముల సుబ్బయ్య, జిల్లాలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పర్యటన కార్యక్రమం గురించి ఇలా తెలుపుతున్నారు:

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి 16వ తేదీ ఉదయం 7 గంటలకు ఏలూరు చేరతారు. 11 గంటలకు చింతలపూడి, ఐంటగుంటకు ఆడేపల్లిగూడెం, రెండు గంటలకు అత్తిలి, 3 గంటలకు నూరుచేరు, 4 గంటలకు ఆచంట, 5 గంటలకు పాలకొల్లు, 6 గంటలకు నరసాపురం, 7 గంటలకు భీమవరం బహిరంగసభలలో ఉపన్యసిస్తారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు :
ఉ॥ 4; మ॥ 1.50 సా॥ 7;]
ఆంగ్లంలో వార్తలు ఉ॥ 8:
మ॥ 1.30: సా॥ 6: రా॥ 9.

మంగళవారం, జనవరి 17

హైదరాబాద్ — ఎ
(405.4 మీ)

ఉ : 6.00 ఎందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి ముక్తావళి 6.50 వాద్య గోష్ఠి 7.45 సుగం సంగీత్ 8.30 విజయవాడ వరకు 11.45 పాటశాలలకు.

మ : 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 1.40 చిత్రగీత్ 2.00 లలిత సంగీతం 2.20 జి. ఎం. డోమెంగో 2.30 పాటశాలలకు.

సా : 5.30 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 ముఖ్య ప్రకటనలు 6.30 లేడీయా గోష్ఠి 7.15 దీక్ష 7.45 గోడ్డు ప్రమాదాలు 8.00 సీగల కోరిన పాటలు 8.40 వాద్య గోష్ఠి 9.30 విజయవాడ వరకు 10.40 జనగణమన.

హైదరాబాద్ — బి

(భద్రత : 333.3 మీ)
(విశాఖపట్నం : 322.6 మీ)
సా : 5.30 నుండి రా : 10.40 వరకు

(89.42 మీ)

ఉ : 6.00 ఎ వరకు 8.00 ఎ వరకు 11.45 ఎ రకు.

మ : 12.30 ఎ వరకు 2.10 వాద్య సంగీతం 2.20 ఎ వరకు 2.50 ప్రసార సమాప్తి.

సా : 5.30 ఎ వరకు 7.15 ఎ వరకు 9.30 ఎ వరకు 10.40 జనగణమన.

విజయవాడ
(357.1 మీ)

ఉ : 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి ముక్తావళి 7.15 కె. ఎల్. రంగనాయకి 7.45 సంగీత శిక్షణ 8.30 వీణ.

మ : 11.45 పాటశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి

సా : 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలిత సంగీతం 6.05 వాద్య బృందం 6.25 ముఖ్య ప్రకటనలు 6.30 వంటనీమలు 7.15 దీక్ష 7.45 చిత్రతరంగిణి 8.00 ఉభయ కుశలోపరి 8.45 ప్రాదేశిక సంగీతం 9.30 "మోహిని రుక్మాంగద" 10.35 జనగణమన.

మద్రాసు — ఎ
(416.7 మీ)

ఉ : 6.00 వందేమాతరం 6.45 వేణువు 7.35 రూపకం 8.05 వి. ఎస్. జ్ఞానమ్మ 8.30 సంగీత మంజరి 8.50 గీత మంజరి 9.15 వీణ 9.45 ఎ. సుందరేశన్.

మ. 12.40 బి వరకు 1.00 స్త్రీలకు 1.30 వాద్యగోష్ఠి 1.45 చిత్రగానం 3.20 రికార్డు సంగీతం.

సా : 5.30 వీణ 6.20 చిత్రగానం 6.45 నాటిక 8.00 ఎస్. ముత్తు మీనాక్షి 8.30 కెల్మిసై 8.45 వాద్య సంగీతం 9.15 వీణ 10.30 చిత్రగానం 11.30 పాటూతై 11.35 కె. ఎల్. సైగల్ 12.00 జనగణమన.

మద్రాసు — బి
(211.3 మీ)

ఉ : 6.00 ఎ వరకు 6.45 ఎ వరకు 7.15 సంగీత మంజరి 7.35 వాద్య గోష్ఠి

మ : 12.30 పాటశాలలకు.

సా : 5.30 పాశ్చాత్య సంగీతం 6.05 ఎ వరకు 6.20 ఆంగ్ల వార్తలు 6.45 ఎ వరకు 7.15 స్వీయ కవిత 8.00 ఎ వరకు 8.40 వాద్య సంగీతం 10.35 జనగణమన.

మంగళగిరి అసెంబ్లీ జనసంఘ అభ్యర్థిగా
రిటైరు పోలీసు ఇన్స్పెక్టరు పోటీ

మంగళగిరి, జనవరి 12—మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుండి జన సంఘ అభ్యర్థిగా రిటైరయిన పోలీసు ఇన్స్పెక్టరు శ్రీ కుందేటి కోటేశ్వరరావును నిర్ణయించినట్లు మంగళగిరి మండల జనసంఘ కార్యదర్శి శ్రీ సత్తెమల్లి నాగభూషణం ప్రకటించినారు. జిల్లా పార్టీ నాయకులు కూడా ఈ అభ్యర్థిత్వాన్ని ఆమోదించినట్లు ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో రంజాన్ ఈద్ ప్రార్థనలు
మిర్ ఆలం చెరువు సమీపంలోని ఇద్గాహ వద్ద 3 లక్షల మంది సమావేశం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 13 : నేటి ఉదయం రంజాన్ ఈద్ ఉత్సవ సందర్భంగా సుమారు 3 లక్షలమంది ముస్లిములు మీర్ ఆలం చెరువు వద్ద ఇద్గాహ వద్ద రంజాన్ ఈద్ ప్రార్థనలు జరిపారు.

ఉంగధ్రదేశ్ ముస్లిం బోర్డు వారు ఈద్ ప్రార్థనల నిమిత్తం భారీ ఏర్పాట్లు గావించారు. సమావేశమైన జనసమూహం శాంతి కార్యార్థం పోలీస్ కంట్రోల్ ఏర్పాటు చేశారు.

మక్కా మసీదు పేష్ ఇమామ్ మౌలానా, ముఫ్తీ గుల్జార్ ప్రార్థనలను నిర్వహించారు. ప్రార్థనలు పూర్తయిన అనంతరం పరస్పర ఆలింగనాలు జరుపుకుని రంజాన్ ఈద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఇద్గాహ అంతా జనంతో నిండిపోయి, బయట సిమెంటు రోడ్డువరకు సమావేశానికి వచ్చిన వారు కూర్చోవలసివచ్చింది.

ప్రధానంగా, రోడ్డుకు సుందరమైన అర్చి ఏర్పాటు చేసి "స్వాగతం (వెల్‌కమ్)" అని, "ఈద్ ముబారక్" అని వ్రాశారు. చార్మినార్ వద్ద మక్కా మసీదుగా మనోరంజాన్ ఈద్ సామూహికంగా జరిగింది.

జూబిలీహిల్స్‌లోని అనేక మసీదులలోకూడా ఇటువంటి ప్రార్థనా సమావేశాలు జరిగినై. నెలంతా ఉపవాసదీక్ష అనంతరం పేదలకు ప్రార్థనలు జరిపారు.

—:o:—

ఇంఫాల్, జనవరి 13—1962 వ సంవత్సరపు కేంద్ర పాలిత చట్టం నమోదు చేసిన మణిపూర్ రాష్ట్ర సమితి సంగీపూర్ నియోజకవర్గ శ్రీ బాలేశ్వర్ ప్రసాద్ విస్వకర్మ రద్దు చేశారు.

అస్సాం పునర్విభజన: గిరిజనుల హర్షం

ఎన్నికల నిర్వహణ యథావిధిగా కొనసాగుతుందని శ్రీ చాలిహా ప్రకటన

షిలాంగ్, జనవరి 15 : ఢిల్లీలో జరుగుతున్నదంగా చర్చలు సాగించుకు ఏర్పాటు గిరిజన అభివృద్ధి బాధ్యతలకు పలాది ప్రజలు చిరస్మరణీయ మైన పునర్విభజన చేసి ఫెడరల్ ప్రభుత్వ పద్ధతికి వీరు హర్షం ప్రకటించారు.

కొండ ప్రాంతాలకు, మైదాన ప్రాంతాలకు మధ్య ప్రత్యేక స్థానం ఉంటూనున్నది పోలిగా అభివృద్ధిపట్ల కొండ వాసులు శక్తుడ ప్రకటించారు.

అస్సాం ముఖ్యమంత్రి గౌహతిలో మాట్లాడుతూ కేంద్ర మంత్రివర్గ నిర్ణయం మేరకు ఎన్నికల నిర్వహణకు ఎంతగానో సహకరించాలని కోరారు.

శ్రీ చాలిహా ఇంకా ఇట్లా అన్నారు : "పునర్విభజన చేయబడుతున్నది కొండజాతులు తమ కనే ధ్యేయం. దీని కొరకు ఒక సంస్థాన ఏర్పాటుచేయబడుతుంది ఉంటుంది.

తలోగా అస్సాం మంత్రివర్గం అస్సాం కాంగ్రెసు కార్యవర్గ త్వరలోనే, సమావేశాలు. కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయంయొక్క మంచి చెడ్డలను, ప్రభావాలను పరిశీలించుతారు.

అస్సాం పునర్విభజన విధ యాన్ని రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ హర్షించింది.

కలకత్తాలో అస్సాం ముఖ్యమంత్రి

మన్న కలకత్తాలో పత్రికావిలేరులతో మాట్లాడుతూ అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా ఫెడరల్ రాష్ట్రం ఏర్పాటు గురించి పూర్తి వివరాలు తెలుస్తేగాని ఏర్పాటు

సంయుక్త సోషలిస్టుపార్టి అభ్యర్థుల జాబితా

1(అసెంబ్లీ క్షేత్రాలకు పోటీ: శ్రీ టి చౌదరి ప్రకటన

విజయవాడ, జనవరి 13 : మతవాద కమ్యూనిస్టు పార్టీలో తమ ఎన్నిక నర్దుబాట్లు పూర్తి అయినాయని వారికి తమకూ, ఎక్కడ పోటీ దని ఆంధ్రప్రదేశ్ సంయుక్త సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ టి. చౌదరి ప్రకటిస్తున్నారు.

అయితే కమ్యూనిస్టులతో పోటీ తప్పదేమో అయిన తమ విచారం ప్రకటి చారు. స్వతంత్ర పార్టీతో బల్లారి స్థానంలో పంచ్రతిపులు యింకా సాగుతున్నాయని కూడా ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ చౌదరి తమ ప్రకటనలో కాంగ్రెసు నుండింపలేక ప్రధాన లక్ష్యంతో అన్ని ప్రతి పక్షాలతోను ఎన్నికల సర్దుబాటు చేసుకోవాలని కాయకష్టంతో కృషి చేశాం. అందువల్లనే మొదట్లో పోటీ చేద్దామని సంకల్పించుకున్న 37 అసెంబ్లీ స్థానాలలో మేము తప్పక గెలుస్తాం. అని గట్టి నమ్మకముంది. 10 స్థానాలకు మాత్రమే ఇప్పుడు అభ్యర్థులను ప్రకటిస్తున్నాం. మరో 3 అసెంబ్లీ స్థానాలకు కూడా పోటీ చేయాలని నిర్ణయించాం. మరో 2 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేసే విషయం కూడా ఆలోచనలో ఉంది.

అలాగే ఇప్పుడు 1 లోకసభ స్థానానికి మాత్రం అభ్యర్థి పేరు ప్రకటిస్తున్నాం. కాని మరో 3 లోకసభ స్థానాలకు కూడా పోటీ చేయాలనే ఆలోచన ఉంది అని ఆయన ప్రకటించారు.

అభ్యర్థుల జాబితా

అసెంబ్లీ

కరీంనగరంజిల్లా : 1. మంథనిపురం (రిజర్వు)—ఎ. పాలబూర్తి, 2.కుంటాలపురం ... జగన్నాథరెడ్డి, (ఎస్. ఎస్. పి. నిలబెట్టిన స్వతంత్ర అభ్యర్థి).

హైదరాబాద్‌జిల్లా : 1. మహా గుజ్జ—శ్రీ బద్రివిశాల్‌పిట్టి, 2. తాండూరు—మల్లారావుపేట పాటిల్, 3. సికింద్రాబాద్—శ్రీ బి. ఎస్. మహదేవ్‌సింగ్ (ఎస్. ఎస్. పి. నిలబెట్టిన స్వతంత్ర అభ్యర్థి).

మహబూబ్‌నగర్‌జిల్లా : 1. కల్వకుర్తి—... నారాయణ.

కర్నూలు జిల్లా : 1. కర్నూలు—ఎ. వై. ... (రాష్ట్ర సంఘ అధ్యక్షుడు) 2. ... ఎన్. ...

గుంటూరుజిల్లా : 1. అద్దంకి—... పాలబయ్య.

పశ్చిమ గోదావరిజిల్లా : 1. ... 2. ... (పార్టీ సింబల్ ... అభ్యర్థి).

1. దేవి, 2. పరిగి (కర్నూలు జిల్లా) 3. కమిరి (నెల్లూరుజిల్లా) అసెంబ్లీ స్థానాలకు కూడా పోటీ చేయాలని నిర్ణయించుకుంటుంది. ప్రత్యర్థుల పేర్లు ... ప్రకటించబడలేదు.

1. అలంపూరం (కర్నూలు జిల్లా) 2. సంగారెడ్డి (హైదరాబాద్ జిల్లా) పెండ్లి స్థానాల విషయంలో ఆలోచనలో ఉంది.

(తరువాయి)

1. పెద్దపల్లి—శ్రీ ఎలి బి.

1. కర్నూలు, 2.పత్తికొండ, 3.నంద్యాలపేట—శ్రీ ... ధ్యానం విషయం ఆలోచనలో ...

మంత్రి గురుమూర్తితో పర్వతవర్ధని పోటీ

జనసంఘ్ నిర్ణయం

హైదరాబాదు, జనవరి 13 : రాష్ట్ర కార్మిక, రవాణా శాఖ మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తితో భారతీయ జనసంఘం రాష్ట్ర మహిళా విభాగ్ కన్వీనర్ శ్రీమతి ఎ. పర్వతవర్ధని కూడ పరకు పోటీ కిస్తారు. హైదరాబాదు పట్టణంలోని కైరతాబాద్ నియోజక వర్గం నుంచి శ్రీ గురుమూర్తి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

జనసంఘం రాష్ట్ర పార్లమెంటరీ బోర్డు నిన్న శ్రీమతి పర్వతవర్ధని అభ్యర్థిత్వాన్ని ఆంగీకరించింది. ఆసీఫ్‌నగర్ నుంచి శ్రీ మంజూ ప్రభాకర్ యీ పార్టీ తరపున అసెంబ్లీకి పోటీ చేస్తారు.

సికింద్రాబాద్ పట్టణ నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ జి. ఎస్. అంజయ్యను సమర్థించాలని కూడా పార్లమెంటరీ బోర్డు నిర్ణయించింది.

కొత్త ప్రధాని: సిండికేట్ వైఖరిపై పాయిల్ వివరణ

(1 వ పేజీ తరువాయి)

సూచనలు కనిపిస్తున్నాయి.

ప్రశ్న : అవి ఏమిటో పేర్కొంటారా ?

సమాధానం : అవి ఏవో సమయాసంగా మీరే చెప్పనక్కర్లు. అవి ప్రజా సోషలిస్టుపార్టీ, స్వతంత్రపార్టీ, జనసంఘం ఇవన్నీకూడా ప్రజాస్వామిక పక్షాలే.

తాము ప్రజాస్వామిక వాదులమేనని మమ్మల్ని అంటున్నా, వారిని ఈ బాధితాలో చేర్చడం నాకు ఇష్టంలేదు. సంయుక్త సోషలిస్టుపార్టీ ఆశయాలు ఏమిటో నాకు తెలియవు.

ప్రశ్న : మీకాంగ్రెసును మీమోయించాలనేమిటి ?

సమాధానం : దానిలో ఉన్నదంతా కాంగ్రెస్ తరుగుబాటుదారులే. ఒకవిధంగా చూస్తే అది కాంగ్రెసు రూపాంతరమే. అందువల్ల దానిని ఇప్పుడు పెద్ద పార్టీగా చెప్పుకోవలసిన అవసరం లేదు.

కేవలము తిరుగుబాటుదారులతో కూడినదేదీ కూడా పార్టీ అనిపించుకోలేదు. అది కొన్ని సీట్లు గెలుచుకుంటే గెలుచుకోవచ్చు. కాంగ్రెసును కొంత ఇబ్బంది పెడితే పెట్టవచ్చు. అంతకుమించి ఏ చేయగలిగేది లేదు.

ప్రశ్న : ఎన్నికల అనంతరము, తిరుగుబాటు దారులను పార్టీలో తిరిగి చేర్చుకోవడానికు గట్టి ప్రయత్నాలు జరుగనున్నవని మీరు అనుకుంటున్నారా ?

సమాధానం : కాంగ్రెసులోనే పెద్ద మార్పుగమ్మన్నది. మార్పు రావాలికూడాను. 1920లో గాంధి ఆశయాల పేరుకు, రాజకీయ స్వాతంత్ర్య సాధనకు అనువైన రూపాన్ని అది సంతరించుకున్నది. ఆనాడు దానికి ఆర్థిక సిద్ధాంతపరే లేదు.

కాని నేడు ఈ అంశాలు ప్రవేశించినవి. అందువల్ల వివిధ సిద్ధాంతాలకు చెందిన ప్రజలు పార్టీలోనైన రాజకీయ సంస్థను ఏర్పాటు చేయజూశారు. ఈ చరిత్రాత్మక అంశం కారణంగా నేడు ఈ వివాదం కలుగుతున్నది. ఉదాహరణకు నాకు శ్రీ కృష్ణ మీనన్‌కు పోలిక ఎమిటో" మేమిద్దరం ఒకే పార్టీలో పని చేశాం. అందువల్ల మేము పూర్తిగా అవసరమైన వివాదాలను సంస్థలో కలుగొన్నాము. ఆయన స్వాగతించెత్తి నది అని కాని, నాది పని అయినది అని కాని నేను చెప్పజాలడంలేదు. మేము ఒకే మార్గానికి చెందిన వారము కాము అంతే. నేను పూర్తిగా ఒక ఉదాహరణ మాత్రమే ఇచ్చాను. ఇంకా ఇతరులు వున్నారు.

ప్రశ్న : అంటే మీరు ఇతరులకు ఈ వివాదాలు లగ్గ చేయుటకు ఎలాటి ప్రయత్నమూ చేయలేదు. మీనన్ పార్టీలో వుండడం వల్ల మీ వ్యతిరేకతవల్లనా తెలుపలేదు.

సమాధానం : నాకు, శ్రీ కృష్ణమీనన్‌కు మధ్య కాస్త మొత్తం ఈ విభేదాల పరిష్కారానికి క్రమబద్ధమైన ప్రయత్నాన్ని నేను చేస్తున్నాను. కాంగ్రెస్ రాజ్యాంగంలో "ప్రజాస్వామ్య సోషలిజం" అనే పదం నా పట్టుదల వల్లనే చేర్చబడింది. మనం ప్రజాస్వామ్య సోషలిజానికి కట్టుబడివున్నాము. రాజ్యాంగంలో ఈ పదం చేర్చేందుకు జవహర్‌లాల్ నెహ్రూ అనుమతిని నేను పొందాను. విధానంగానే కాక ఒక సంప్రదాయంగా ప్రజాస్వామ్య సోషలిజానికి నేను కట్టుబడి వున్నా నాకు దానిపై విశ్వాస లేదని చెప్పే ప్రజలు కొందరున్నారు. తూర్పు యూరోపియన్ దేశాలు, రష్యాలో మనం ఎంత మైత్రి పూర్వకంగా వున్నా ఆ దేశాలలో రాజకీయ వ్యవస్థ బహు సంఖ్యలో కూడిన పార్టీలపై ఆధారపడిలేదు కనుక, మనం అనగా హాస చేయుటనే తీరిలో అక్కడ సార్వత్రిక ఎన్నికలు జరగవు కనుక, మనం ఆ వ్యవస్థను అంగీకరించలేము. అందువల్లనే కాంగ్రెస్ ఒక పార్టీ మాత్రమే కాదని వివిధ సిద్ధాంతాలు కల ప్రజలు ఒకే వేదికపై సమకూడే సామూహిక వ్యవస్థ అని ఒప్పుకొన్నారు.

ప్రశ్న : ఈశాన్య బొంబాయి నియోజక వర్గానికి ... అభ్యర్థిత్వాన్ని కేంద్ర ఎన్నికల సంఘంలో సభ్యులుగా తిరస్కరించినది నిజమేనను, మీరే ఆయన అభ్యర్థిత్వాన్ని త్రోసివేయబడేటట్లు చేశారని చెప్పబడుతోంది ?

సమాధానం : జరిగినది ఇదికాదు. దీని వెనుక బోలెడు చరిత్ర వున్నది. 1957 లో అయనకు టికెట్టు ఇవ్వబడింది. ... శ్రీ నెహ్రూ కోర్కెపైనే జరిగింది. నేను ఆయనను ... చేయకపోతే ... ఆయన్ని గెలిపించ...

ఆ నియోజకవర్గంలో మాకు ఎన్నడూ పోటమి కేదు. 1962 లో శ్రీ మీనన్ అభ్యర్థిత్వాన్ని కాపాడేందుకు ఆయనకు అదే టికెట్టు ఇవ్వగలమని కాని ఉత్తర బొంబాయినుంచి ఆయన నిలబడరాదని శ్రీ నెహ్రూతో నేను చెప్పాను. శ్రీ మీనన్ నిలబడరాదే నేను భావించాను కాని తాను రక్షణమంత్రి అయినందున మెట్రోపాలిటన్ పరిధిలోనే తాను పోటీ చేయాలని శ్రీ మీనన్ అన్నారు. శ్రీ నెహ్రూజీ తాను రూరల్ నియోజకవర్గానికి చెందినట్టు నాకొకసారి చెప్పారు.

శ్రీ మీనన్ ఎన్నికల ప్రచారాన్ని కమ్యూనిస్టులు చేసిపెట్టారు. మేము ఆ నియోజకవర్గానికే వెళ్లలేకపోయాము. అంతవరకు సమాజ్య సంస్థగా వున్న బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ సంస్థలో ఆయన ప్రమేయాన్ని రాజీనామాలు చేశారు. తిరిగి శ్రీ మీనన్‌కు టికెట్టు ఇవ్వరాదని అయిదేండ్ల క్రితమే నిర్ణయించబడింది. ఈ సారి కూడా బొంబాయినుంచి నిలబడవద్దని రెండు మూడు సార్లు మేము ఆయనకు విజ్ఞప్తి చేశాము. కనుక చోటినుంచి అయినా ఆయన పోటీ చేయడానికి మేము అభ్యంతరం చెప్పలేదు.

శ్రీ మీనన్ ఢిల్లీనుంచి పోటీ చేయాలని తాను వాంచిన్నట్టు శ్రీ బ్రహ్మప్రకాశ్ నాతో చెప్పినప్పుడు నాకు ఎలాటి అభ్యంతరంలేదని బొంబాయి కూడా కాదనుదునని. పి. పి. సి. లో వాలుగాణాం సభ్యత్వం కూడా లేనందున ఆయన బొంబాయి నుంచిమాత్రం పోటీ చేయరాదని నేను అన్నాను. న్యాయ సూత్రాలు ప్రతివారికీ వర్తిస్తాయని శ్రీ మీనన్ తెలుసుకోవాలి. కేంద్ర ఎన్నికల సంఘంలో ఆయన అభ్యర్థిత్వం త్రోసివుచ్చేటట్టు చేసే పని నాదికాదు. బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ సంఘమే ఏకగ్రీవంగా ఆయన అభ్యర్థిత్వాన్ని త్రోసి పుచ్చింది. కేంద్ర ఎన్నికల సంఘంలో ఆరుగురు సభ్యులు ఒకవైపు అయిదుగురు మరో వైపు వున్నట్టు ప్రజలు చెబుతున్నారు. మేము వోట్లు తక్కించలేదు. ఏకాభిప్రాయం ఆయనకు వ్యతిరేకంగా వుంది. కేంద్ర ఎన్నికల సంఘం సమావేశంలో శ్రీ మీనన్‌ను బలపరచేవారు మాట్లాడలేదని ప్రధాని చెప్పినట్టు వార్త వచ్చింది. వచ్చేసారి బి. పి. సి. సి. టికెట్టు ఇవ్వబోరని శ్రీ మీనన్ చెప్పవలసిందిగా గత ఎన్నికల అనంతరం శ్రీ జవహర్‌లాల్ నెహ్రూకు నేను చెప్పినట్టు ప్రధానికి నేను వివరించాను. కేంద్ర ఎన్నికల సంఘంలో నేనొక్కడనే మీనన్‌కు వ్యతిరేకినయితే ఆయనకు టికెట్టు లభించి వుండేది.

ప్రశ్న: సిండికేట్‌లో మీరు ముఖ్యమైన సభ్యులని చెప్పబడుతున్నది. అసలు సిండికేట్‌అంటూ వుందా ? ఆ విషయం మరలా చెప్పండి.

సమాధానం : సిండికేట్ అన్న పదాన్ని మొదట కమ్యూనిస్టులు అర్థనిస్టులువాడారు. ఆ తర్వాత అది నిస్పృహంగా ప్రచారంలోకి వచ్చి ది. ఇప్పుడు మేము దానిని గురించి పట్టించుకోవడంలేదు. సిండికేట్ అంటే అర్థం ఇద్దరు ప్రధాన మంత్రులు శాస్త్రి, శ్రీమతి ఇందిరా గాంధీలను ఎన్నుకొన్నవారిని అనుకొన్న పక్షంలో మేము దానికి గర్విస్తున్నాము.

ఉద్యోగుల కోర్కెకు అధిక ధరలకు పోటీ

—శ్రీ సంజీవయ్య సూచన

కర్నూలు, జనవరి 12—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయం ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతూ, కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, అవసర వస్తువుల ధరల పెరుగుదల, వేతనాలు పెంచాలని కోరటం ఒక దానిని మించి ఒకటి పోతోంది. పరిస్థితికి పరిష్కారమార్గం ఉద్యోగులు తమ కరువు భత్యం పెంపుదలను నగదు రూపంలో కాక వస్తు రూపేణా కోరితే సాధ్యం అవుతుందని లేకపోతే ఈ సమస్యకి అంతుపుండదని పేర్కొన్నారు.

ఆహార ధాన్యాలు తదితర అవసర వస్తువులు ఉద్యోగులకు సబ్సిడీ ధరలకు విక్రయించవచ్చునని, కరువుభత్యం నగదు రూపంలో పెంచుటకు బదులుగా ఈ విధంగా చేయటం బాగుంటుందని కేంద్ర మంత్రి సూచించారు.

అధిక వేతనాల కోసం ఆందోళన సాగించలవి ఉద్యోగులు అనుకోటం తడవుగా వస్తువుల ధరలను పర్తకులు పెంచేయటం సాగిస్తున్నారని, శ్రీ సంజీవయ్యకు ఉద్యోగులు తెలియ జేశారు.

ప్రభుత్వ ముద్రణాలయం వద్ద ముద్రణాలయం ఉద్యోగుల యూనియన్ మాతృభవనానికి ప్రారంభోత్సవం చేసిన అనంతరం, కేంద్ర మంత్రి ఉద్యోగుల నుద్దేశించి ప్రసంగించారు. సభకు యూనియన్ అధ్యక్షుడు, శ్రీ కె. సుబ్బారాయుడు అధ్యక్షత వహించారు.

శ్రీ రామస్వామి నివేదికను చదివారు.

శ్రీ సంజీవయ్య ప్రసంగం కొనసాగిస్తూ, కేంద్రంలో కార్మిక మంత్రిగా ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో మంత్రి పదవిలోనున్నప్పుడు, కార్మికులకు ప్రస్తుతం ఉన్న ప్రావిడెంటు ఫండ్ సౌకర్యాలకు బదులుగా పెన్షన్ ఇవ్వాలని తాను వాదించానని పేర్కొన్నారు.

బోనస్ శాసనం గురించి తమ వద్దకు వచ్చిన ప్రతినిధివర్గం గురించి ప్రస్తావించి' గుంటూర్లలో ప్రతినిధి వర్గ సభ్యులు తమను దామోదరం సంజీవయ్య అనుటకు బదులుగా బోనస్ సంజీవయ్య అని పిలుస్తామని అన్నారు, అని ఆయన తెలియ జేశారు.

పారిశ్రామిక ఉద్యోగులకు ప్రయోజనం చేకూరే శాసనం వచ్చే దాక ఆగి తమను పెన్షన్ సంజీవయ్య అని పిలువవని రాయు బార్ వర్గ సభ్యులకు జవాబిచ్చానని ఆయన అన్నారు.

ఎన్. జి. ఓ. ల ఆందోళన

శ్రీ శ్రీరాముల వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15—ఎన్నికల దృష్ట్యా ప్రభుత్వంపై నత్తిడి తీసుకుని రావడమే ప్రభుత్వోద్యోగుల ఆందోళనలో ఉద్దేశమని పేర్కొనడం సరికాదని అఖిల భారత ప్రభుత్వోద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. శ్రీరాములు చేదు ఖండించారు. ప్రధాన మంత్రి కేరళలో ఎన్నికల పర్యటన సందర్భంలో ఈ అంశంపై వ్యక్తం చేసిన అభిప్రాయాలకు శ్రీ శ్రీరాములు సమాధానమిస్తూ, కరువుభత్యం వ్యత్యాసాన్ని గురించిన సమస్య దశాబ్దంగా వున్నదని అన్నారు. ఒక యుంత్రాంగాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి న్యాయ ఫైనాన్స్ కమిషన్ సూచించిందని, కాని దురదృష్టవశాత్తు కేంద్ర ప్రభుత్వం ఉదాసీనత చూపిందని ఆయన అన్నారు. ఉద్యోగులు చాలకాలం వేచి వున్నారు. కనుక పరిశ్రమ రెండు మాసాలపాటు పోకపట్టాలన్న ప్రధాన మంత్రి అభిప్రాయం "గుర్రం మీదుగు బండిని పుంచడం" వంటిదని శ్రీరాములు అన్నారు.

కరువు భత్యం పెంచడంవల్ల ధరలు పెరుగుతాయని ప్రధాన మంత్రి చెప్పిన విషయం ఎంతవరకు సబబు ? అని ఆయన ప్రశ్నించారు. ధరలు పెరిగిన తర్వాత పరిహారం మాత్రమే కరువుభత్యం పెంపు అని ఆయన చెప్పారు. సమాజంలో పీడితవర్గాలు పీల్కక్కరే కాదన్న ప్రధాన మంత్రి వాదాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ కొద్దిమంది చేతులలోనే ఆర్థిక సంపద కేంద్రీకృతమై వున్న ఈ దేశంలో ఈ వైఖరికి అర్థంలేదని అన్నారు.

సరుకుల పరిస్థితి రాష్ట్రానికి సంబంధించిన వ్యవహారమని, ఇప్పుడు వస్తువులను గురించి ఆలోచించడం సక్రమంకాదని ప్రధాన మంత్రి వ్యక్తం చేసిన అభిప్రాయాన్ని గురించి శ్రీరాములు ప్రస్తావిస్తూ ఇది అవసర వస్తువులకు సంబంధించిన సమస్య కానే కాదని, కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల వేతనాలు పెంచేందుకు సహాయం అవసరమైన రాష్ట్రాలకు కేంద్రం అదనపు రాబడులు అందజేయడానికి సంబంధించిన సమస్య అని అన్నారు.

నందా లేఖపై ప్రధాని వ్యాఖ్య

కాలికట్, జనవరి 14 : గోవధను నిషేధించే విషయాన్ని పరిశీలించేందుకు ప్రభుత్వం ఇదివరకే అనుకూలమైన చర్యలు తీసుకున్నదనీ, నిరాహారదీక్ష సాగిస్తున్న పూరీ శంకరాచార్య ప్రభృతుల ప్రాణాలను కాపాడాలనికూడా ఆత్రతతో ఉన్నదనీ ప్రధానమంత్రి చెప్పారు.

శ్రీ నందా తమకు రాసిన లేఖపై ప్రధాని నేకిక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో పై విధముగా వ్యాఖ్యానించారు.

శ్రీ శంకరాచార్య ప్రాణాలను కాపాడేందుకు గోవధను పూర్తిగా నిషేధించాలని శ్రీ నందా కోరారు.

ప్రభుత్వము తన విధానాన్ని విస్పష్టముగా చెప్పిందని ప్రధాని అన్నారు. తమ దీక్షలను విరమించవలసినదిగా శ్రీ శంకరాచార్య ప్రభృతులను మనం అంతా కోరామనీ, ఈ దీక్షలను రాజకీయాలతో ముడిపెట్టకపోతే వాటిని ఎందువల్ల విరమించరనీ ప్రధాని అన్నారు.

—:o:—

సికింద్రాబాద్ నుంచి శ్రీ మను దేవ్‌సింగ్ పోటి

హైదరాబాద్ జనవరి 15—శ్రీ బి. ఎస్. మహదేవ్ సింగ్ రానున్న ఎన్నికలలో సికింద్రాబాద్ శాసన సభ నియోజకవర్గం నుంచి ఏ పార్టీకి చెందని అభ్యర్థిగా పోటీ చేస్తారు. తాను ఎస్. ఎస్. పి. అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్టు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు వాస్తవంకాదని శ్రీ సింగ్ ఖండించారు. తన అభ్యర్థిత్వాన్ని బలపరచాలని ఎస్. ఎస్. పి. సహా మిత్ర పక్షాలూ నిర్ణయించినట్టు ఆయన తెలిపారు.

పటాన్‌చెరువు ఫార్మ్‌లో పోలీసులచే కాల్పులు

రెండువర్గాలమధ్య కొట్టాట దహన కాండకు దారితీసిన ఫలితం

షాబాద్, జనవరి 15 : నిన్న సాయంత్రం యిక్కడి రెండువర్గాలమధ్య జరిగిన సంఘర్షణ దరిమిలా కొన్ని గృహాలకు నిప్పు పెట్టిన ఒకగుంపును చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరిపారు.

పట్టణంలో విధించబడిన కర్ఫ్యూ వేటలుం 8 గంటలకు ముగిసింది.

హిందూ గుజ్జార్లకు, నివసిస్తున్న కొన్ని ప్రాంతం స్వాధీన పర్చుకొనే విషయమై రెండువర్గాలమధ్య సంఘర్షణ జరిగిందని, ఆ తర్వాత అయిళ్లకు నిప్పు పెట్టటం జరిగిందని పోలీసులు చెప్పారు.

ఈ విషయం తెలియగానే జిల్లాధికారులు హుటాహుటిన అక్కడకు వెళ్లారు.

ప్రాణనష్టం వివరాలు తెలియరాలేదు.

తెల్లవెంట్రుకలుండవు

పోగడడం మాకు ఇష్టంలేదు. కానీ "మోక్షరంజన్" ఆయుర్వేదిక్ సంపెడ్‌ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగామార్చును. మొదట తతెల్ల వెంట్రుకలువల్లనిగా మారి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. తతఆయిల్ జ్ఞాపకశక్తి కంటిచూపు వృద్ధిపరచును. లాభం పొందిన వారు 1000పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు.10/—

Bengal Ayurved Bhawan (55)
P.O. Katri Sarai (Gaya) India.

* కేలండర్లు ఉచితం *

అందమైన బొమ్మతో 1967 సన్న కేలండర్లు ఎన్ని కావలెనన్నా ఉచితంగా పొందవచ్చు. పై భాగంలో రబ్బరు స్టాంపుతో మీ చిరునామా వేసుకోవచ్చు. అడుగు భాగాన మా ప్రచారం ఉంటుంది. మీ స్నేహితులకు, కాంటాదారులకు ఎందరికైనా పంచి పెట్టుకోవచ్చు. శాంపిలు చూడాలనుకుంటే ఒక కార్డుపై మీ చిరునామా వ్రాసి, పది పైసల తపాలబిళ్ల అంటించి పంపితే, అందులో ఒక కేలండర్ పంపబడును. వంద కావలసిన వారు ఒక రూపాయి, వెయ్యి కావలసినవారు రు. 10లు పంపాలి. ఇవి పోస్టు ఖర్చులకుమాత్రం. కేలండర్లు ఉచితమే. దేశపేర, ఏలూరు, ఆంధ్రకుపంపండి.

HINDUSTAN LEVER LIMITED — THE SEAL OF QUALITY

హిందూస్థాన్ లీవర్

ఈ క్రింద తెలిపిన తమ సబ్బుల యొక్క

ధరల తగ్గింపు

రూపాయి విలువ తగ్గింపునకు ముందున్న స్థాయికి సమానంగా తెచ్చినట్లు ప్రకటింప సంతసిస్తున్నారు

		కొత్త ధరలు (స్థానిక పన్నులు అదనం)
సన్‌లైట్	...	0.57
లైఫ్‌బాయ్	...	0.67
లక్స్‌టాయిలెట్ (పెద్దది)	...	0.67
లక్స్‌టాయిలెట్ (చిన్నది)	...	0,21
రెక్సోనా (పెద్దది)	...	0.67
రెక్సోనా (చిన్నది)	...	0.21
లక్స్‌ఫ్లేక్స్ (పెద్దరకం)	...	2.80
లక్స్‌ఫ్లేక్స్ (మధ్యరకం)	...	1.35
లక్స్‌ఫ్లేక్స్ (చిన్నరకం)	...	0.71
పియర్స్ ట్రాన్స్‌పెరెంట్	...	1.07
మహారాణి శాండల్	...	1.11

మా యీ అధికార పూర్వకమైన ధరలపట్టీ మా డీలర్లందరకు యివ్వబడుచున్నది.

హిందూస్థాన్ లీవర్ కుటుంబానికంతా సేవ చేస్తుంది

HLL. 6-140

నేటినుండి వచ్చే ఐదు ఏళ్లలో రూపాయి విలువ 25 పైసలు మాత్రమే అవుతుందా ?

నేడు దేశములో ఏమి జరుగుతోంది ?

గత 5 ఏళ్లలో రూపాయి విలువ ఎలా తగ్గిందో చూడండి.

1962 – 5% 1965 – 46%
1963 – 16% 1966 – 52%
1964 – 30%

1966 సం॥లో ప్రభుత్వము రూపాయి విలువను తగ్గించవలసివచ్చింది

కాని రూపాయి విలువ తగ్గించిన తరువాత కూడ అవసర వస్తువుల ధరలు యింకా ఎక్కువ అయేయి. ఉదాహరణకు

కూరలు, పళ్లు, చేపలు	– 25%
వనస్పతి	– 25%
పాలు మరియు పాల తయారులు	– 18 నుండి 53 వరకు
మందులు	– 15 నుండి 20 వరకు

గత ఐదు ఏళ్లలో దేశములో రూపాయి విలువ 50% పైగా తగ్గింది.
మీరు యీ ప్రశ్నను వేసుకోండి...వచ్చే 5 ఏళ్లలో ఏమి జరుగుతుంది ?

దీనికి మీరు ఏమి చెయ్యాలి ? స్వతంత్ర పార్టీకి మీ ఓటు వేయండి

ఈ పరిస్థితులలో స్వతంత్ర పార్టీ ఏమి చేస్తుంది ?
స్థిరమైన విలువగల నిజమైన రూపాయిని యిచ్చుటకు యిలా చేస్తుంది.
★ వ్యర్థమైన ఖర్చులను తగ్గిస్తుంది.
★ జాతీయ ఆదాయమును హరింపచేసే ప్రాజెక్టులను తగ్గిస్తుంది.
★ కరెన్సీ నోట్లను అచ్చువేసి డబ్బు విలువను తగ్గించుటను ఆపుతుంది.
★ అధికమైన ఎక్సైజు డ్యూటీలు మరియు యితర పన్నులను తగ్గిస్తుంది
★ పొలములలో, కార్ఖానాలలో ఉత్పత్తిని అధికము చేస్తుంది.

ఈ ఎన్నికలలో మీరు ఏమి చేస్తున్నారు ?

మీరు ఓటు వేసేముందు జాగ్రత్తగా ఆలోచించండి.
ఈ అవకాశమును జారవిడుచుకోకండి

5 ఏళ్ల తరువాత ఎక్కువ ఆలస్యము అయిపోవచ్చును

స్వతంత్ర పార్టీకి ఓటు వేయండి

mcm/swp-2 U

బోషధములు

నారసింహ లేహ్యాలు

మేహము, నిక్కాక, నిస్సత్తువను పారద్రోలి లక్ష్యపెట్టని, బలమును కలుగజేసును. 20 తు. డబ్బీ రు. 4—మాత్రి, రోజాపుష్ప లేహ్యం—అబ్బీమును, మిలబ్బిమును పారద్రోలి చక్కగా కాలిరోజనములగును. 15 తు. రు. 1—75 పి.సి.ఎ. అండ్ కో, పెరేడు, నెల్లూరు జిల్లా.

పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు. 5—50
(1) కోక్కోక శాస్త్రం (2) నపుంసకత్వ
(3) మూర్ఖత నివారణలు (4) 84 ఆసనములు (5) బహుస్త్రీలతో సుఖం. ఒక్కొక్క పుస్తకం రు. 2/—పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయబడ్డ.

SULEKHA TRADERS
(APD-7) Beat No. 13, Aligarh.

తెల్ల వెంట్రుకలుండవు

పోగొడతం మాకు గొప్పలేదు. కనీ "మా యోగ రంజన్" ఆయుర్వేదిక్ సెంచురీ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలు నల్లనిగా మారి, అటుపైన నల్ల వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపునుద్దీపరచును. లాభం పొందినవారు 1000పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/—.

Nath Ayurveda Bhawan (55
P. O. Katri Sarai (Gaya)

హోమియోపతి

తెలుగులోకూడ హోమియోపతి వైద్య ముపై పొస్టల్ ట్యూషన్ నభ్యసించుట. వైద్యంచేయుటకును, ప్రభుత్వమువారి 'B' రిజిస్ట్రేషన్‌నుపొందుట సంబంధించిన పస్లెట్ కాలువలు లభ్యము.

కోర్సు స్టడీ మెటీరియల్ రు. 10—30 లు
ధరావత్తు : రు 8800/—.

మెయిన్ ఫీరుకొరకు ధరావత్తు 4—2—67న గాని ఆ లోగాగాని చేసినట్లు మూపారం మెండింగు యింజనీరువారి వర్క్సల్ అసిస్టెంటువారి పేర పంపుకొనవలెను.

(సం) సి వెంకటపతిరాజు.
మూపారం మెండింగు యింజనీరు,
విజయవాడ సర్కిల్.

ENGINEERING DEGREE

B. E ఉన్నతి పరీక్షకు ప్రభుత్వము వారిచే Recognise చేయబడిన A.M.I.E. కోర్సు కు Full day time Classes. S.S.L.C తరువాత పరీక్షనుండి పరీక్షలు మరియు P.U.C లేక దానికి సమానమైన పరీక్ష ఆంధ్రా ఇంజనీరింగ్ కాలేజీ అయిన ఆర్టు కలిగిన వారికి ప్రవేశములు కోరబడుచున్నవి. హాస్టలు సౌకర్యము కలదు. ప్రాస్పెక్టస్ మరియు అప్లికేషన్ ఫారములకు రు. 1—50 M O చేయవలెను. K. N gabhushanam, B.E., Principal. S. C. Engineering College, Bellary. Registered by the Government.

కావలెను

పూర్ణానంద విలాస్ ధర్మ సత్రములో పని చేయుటకు ఒకగువ స్త్రీ కావలెను. ఎకౌంట్స్, పైపిను తెలిసియుండవలెను.

వివరములకు: కొత్త పూర్ణానందము,
మేనేజింగు ట్రస్టీ,
పూర్ణానందపేట, విజయవాడ—3.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు శాఖ

చిట్ పెండిరు నోటీసు

యీదిగువ పేర్కొనబడిన పనికి సీలువేసిన టెండర్లు 'A' క్లాసువారియు 'B' క్లాసులో 5 లక్షల లోపు రిజిస్టర్డ్ కంట్రాక్టర్ల నడ్డ నుండి K2 కంట్రాక్టు ఫారములో సూపరింటెండింగు యింజనీరు విజయవాడ సర్కిల్ వారిచే విజయవాడలోనున్న వారి ఆఫీసులో 10—2—67తేదిపొద్దుటి 4.00లకు తీసుకొనబడును. మిగతా వివరములకు భగభాగాన్ని పెట్టుకొనుడి.

పనిపేరు: కృష్ణాజిల్లా నందిగామతాలూకాలో కృష్ణానదిమీద వున్నపర్లి వంతెనకు స్కీములకు సంబంధించిన సబ్స్ట్రక్చరు పనులు తప్పుట.

టెండర్ డిపాజిట్ మొత్తము: రు. 10—30 లు
ధరావత్తు : రు 8800/—.

టెండరు ఫారములకొరకు ధరావత్తు 4—2—67న గాని ఆ లోగాగాని చేసినట్లు మూపారం టెండింగు యింజనీరువారి వర్క్సల్ అసిస్టెంటువారి పేర పంపుకొనవలెను.

పశ్చిమ గోదావరిలో ఎన్నికల ప్రచారం

మంత్రి రామస్వామి, వి. బి. రాజు పర్యటన

(స్వకీయ విలేఖరి)

నరసాపురం, జనవరి 14: గత ఎన్నికలకంటే యీసారి ఎన్నికల్లో కాంగ్రెసుపార్టీ హెచ్చు స్థానాలు గెలుపొందటం మాటికి మారుపేరు తప్పదు. ఆంధ్రదేశం కాంగ్రెసును వోడించగల శక్తి ప్రతిపక్షాలకు ఏమాత్రం లేదు. దురదృష్టవశాత్తు ఎక్కడైన ఒక స్థానం అవకాశం పొందిందంటే అందుకు కారణం కాంగ్రెసులోని అసంతృప్తులు, దురభిమానపరులే కారణమవుతుంది. అట్టివారిపై కాంగ్రెసు చర్యతీసికొనిరావటంలో వెనుకాడదు" అని విన్న రాత్రి యువుట జరిగిన కాంగ్రెసు ఎన్నికల బహిరంగ సభలో శ్రీ తోట రామస్వామి ఉద్ఘాటించారు.

యీ నియోజకవర్గ కాంగ్రెసు ఎన్నికల ప్రచారం నిమిత్తం జిల్లా కాంగ్రెసువారు కుదు, రాష్ట్ర వాయుకులు విస్తృత సాయంకాలం యువుటలు లాగా వేలాది పనులను నారికి స్వాగతమిచ్చారు. దారి పొడుగునా త్రివర్ణ పతాకముంతో అలంకరించి పనులు తమను కాంగ్రెసు పట్ల వున్న గౌరవాభిమానాలు వ్యక్తపరచారు.

కాంగ్రెసు ఎన్నికల నిమిత్తం జరిగిన బహిరంగసభకు శ్రీ వి. బి. రాజు అధ్యక్షత వహించారు. శ్రీ అల్లూరి బాపిరాజు పతాకావిష్కరణ చేశారు. శ్రీయుతులు సూర్యరాజు గోకరాజు, కనిపిండి విజయ నరసింహరాజు, చేగొండి హనుమంతరావు, జవ్వాది లక్ష్మయ్య నాయుడు ప్రభృతులు వేదికపై ఆసీనులైనారు. మంత్రి శ్రీ తోట రామస్వామి సభా ప్రారంభం చేశారు.

"ప్రజాస్వామికంగా యితర దేశాలకంటే మనదేశం ముందుకు పురోగమించాలని రష్యా, చైనా, పాకిస్థాన్, ఇండోనేషియా యితర దేశాల్లో యిప్పటికీ యింతవరకు మన్నిర్మాణ నరపాలన లేక ప్రజలు పీడితులై యున్నారని, శ్రీ వి. బి. రాజు తెలియజేస్తూ సంతోషత్తులు, వాయకులు తీసికొన్నిన స్వాతంత్ర్యాన్ని వినియోగపరచుకొని పార్టీలకు వోటుచేసి మరల బానిసత్వం ఆపాదించుకోకూడదని అన్నారు.

దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుదల గురించి మాట్లాడుతూ ధరల పెరుగుదలవలన ప్రజల్లో కొంత పెదుపు అంటాయుంటని, నిత్యావసర వస్తువుల ధరలు పెరగటం దేశ లో తగిన వంత ఉత్పత్తి లేకపోవటమేనని, ఉత్పత్తి పెరగటానికి కావలసిన విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు దేశంలో సమృద్ధిగా వున్నాయని గత ప్రణాళికల్లో కాంగ్రెసు కొన్నిటినిమాత్రమే సాధించగలిగిందని శ్రీ వి. బి. రాజు వివరించారు.

ఎన్నికల్లో కాంగ్రెసు అభ్యర్థికి ఆర్థికంగాను, శారీరకంగాను తోడ్పడి కాంగ్రెసుకు ఘనవిజయం చేకూర్చ మని దవి శ్రీ అల్లూరి బాపిరాజు విజ్ఞప్తి చేశారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ దాట్ల బలరామరాజు శాసన సభ్యుడు శ్రీ పరకాల శేషావతారం గారలు ఎన్నికల్లో తమకు వోట్లు వేసి కాంగ్రెసుకు విజయం చేకూర్చవలసినదని విజ్ఞప్తి చేశారు.

పరకాల అధ్యక్షుడు శ్రీ కుంటే రామ కృష్ణమూర్తి, పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు కనిపిన సత్యనారాయణ సభను జయప్రదం చేసినందుకు కృతజ్ఞత తెలియజేశారు.

శ్రీ పరకాల శేషావతారం వందన సమర్పణ చేశారు.

పాలకొల్లులో

పాలకొల్లు కాంగ్రెస్ నియోజకవర్గ ఎన్నికల ఆఫీసు శ్రీ తోట రామస్వామి (సహకార శాఖా మాత్యులు) అధ్వర్యంలో వారి సమక్షంలో ప్రారంభోత్సవము చేశారు. మంత్రిగారివెంట ప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ వల్లూరి బస రాజు, పార్లమెంటు అభ్యర్థి శ్రీ పరకాల శేషావతారం, ఆచంట అభ్యర్థి దాసరి పెరు నూతులు, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ చేగొండి హనుమంతరాయుడు ఉన్నారు. మంత్రి శ్రీ రామస్వామిగారు కొబ్బరినారుకొట్టి ఆఫీసును ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన విగ్రహానికి సభకు శ్రీ వల్లూరి బసవరాజుగారు అధ్యక్షత వహించారు. సభకు పాలకొల్లు నియోజకవర్గ కాంగ్రెసు వర్కర్లు, పెద్దలు చాలమంది విచ్చేశారు. శ్రీ అడంట పెదగోపాలం శ్రీ బంగారు చిన సన్నిహారావు, శ్రీ కనిమెడక రామసన్నింహులు, శ్రీ కొటికలపూడి వెంకటేశ్వరరావు, శ్రీ చుండూరి వెంకట నారాయణరావు, శ్రీ కలగ శంభూప్రసాద్, శ్రీ మామిడి నారాయణ శ్రీ అల్లూరి తిరుపతిరాజు, శ్రీ సి. వి. రాజు గారు, శ్రీ రేపాక నాగేశ్వరరావు, శ్రీ బొండాడ పెదగుప్త, శ్రీ యిజ్జాడ రామారావు, శ్రీ చోడగిరి వెంకట్రావు, శ్రీ చక్కా రంగయ్య, శ్రీ చేగొండి సత్యనారాయణ మూర్తి, శ్రీ బోళ్ళ వెంకటసుబ్బారావు, శ్రీ రేపాక శ్రీ రామారావు, శ్రీ అడ్డేపల్లి నాగేశ్వరరావు శ్రీ సూర్యారావు చంద్రరావు వగైరా హాజరైరి. తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పల్లే వెంకటనారాయణగారు మాట్లాడుతూ. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సూరిరాజు త్యాగి యోధుడు, ఉన్నత ఆశయాలుకల వ్యక్తి. పలుసార్లు జాతీయోద్యమం గురిఅయి జైళ్లకు వెళ్ళిన సూరిరాజు అఖండ మెజారిటీతో నెగ్గాలని ఉద్ఘాటించారు. అందే రామవరావుగారు కులతత్వాలకు అతీతముగా ఉండి కాంగ్రెసు విజయమునకు తోడ్పడాలని చెప్పిరి. సమ్మిట వందన సమర్పణతో సభ ముగిసినది.

జగ్గయ్యపేట నియోజకవర్గంలో కాకాని పర్యటన

జగ్గయ్యపేట నియోజకవర్గములోని మాగల్లు, జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు కేంద్రములలో కాంగ్రెసు కార్యకర్తల సమావేశములు జరిగినవి. మాగల్లు గ్రామములో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశమునకు వెంకటకృష్ణారావు అధ్యక్షత వహించారు. పరిసర గ్రామముల నుండి విరివిగా కార్యకర్తలు విచ్చేసిరి. శ్రీ కాకాని వెంకటరత్నం కాంగ్రెసు అఖండ విజయానికి నిమ్మకాయల కృషి చేయవలసినదిగా కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. జగ్గయ్యపేట అసెంబ్లీ కాంగ్రెసు అభ్యర్థి అయిన శ్రీ శ్రేష్ఠి నిరుపేద అయిన కాంగ్రెసు కార్యకర్త అని, ఆయన గెలుపుకై కృషి చేయుట కాంగ్రెసుకు ఘనవిజయాన్ని చేకూర్చుటయే అని తెల్పారు. వెనుకబడిన ప్రాంతమైన మీ నియోజకవర్గ అభివృద్ధికై కృషి చేస్తూ, కార్యదీక్షాసమర్థుడైన శ్రేష్ఠి 36 సంవత్సరముల రాజకీయ చరిత్ర కలవాడని, అయనను మీ ప్రతినిధిగా కాంగ్రెసు నందు మండి పంపి మీ వోటు హక్కును న్యాయపరి చేకూర్చమని విజ్ఞప్తి చేశారు. పిరివెంట ఉంటేనే మనలను నాగభూషణం, కష్టం ఉమా సంహేశ్వరరావు, వేముల వెంకటకేశవరావు, యేడేళ్ళ వెంకటసుబ్బయ్య శ్రీ శ్రేష్ఠిగార్లు కార్యకర్తలకు కాంగ్రెసు విజయానికి తోడ్పడ వలసిందిగా విజ్ఞప్తి చేశారు. మాగల్లు సందర్శనమునకు కాంగ్రెసు ఎన్నికల కమిటీ ఏర్పాటుచేసి, 300 మంది కార్యకర్తలు ఈ సమావేశములో పాల్గొన్నారు.

జగ్గయ్యపేట ఎన్నికల కాంగ్రెసు ఆఫీసులో జగ్గయ్యపేట సమితి కాంగ్రెసు కార్యకర్తల సమావేశము శ్రీ సామినేని విశ్వనాథం గారి అధ్యక్షతన జరిగినది. సుమారు 200 మంది కార్యకర్తలు ఈ సమావేశములో పాల్గొన్నారు. నియోజకవర్గంలోని ఎన్నికల ప్రచారానికి జగ్గయ్యపేట టవును కమిటీని జగ్గయ్యపేటసమితి ఎన్నికల ప్రచారకమిటీని ఎన్నుకున్నారు.

పెనుగంచిప్రోలు ప్రాథమిక కాంగ్రెసు కార్యకర్తల సమావేశము శ్రీ సామినేని విశ్వనాథం, జగ్గయ్యపేట సమితి వైస్ ప్రెసిడెంటుగారి అధ్యక్షతన జరిగినది. శ్రీ పద్మనాభుని సత్యనారాయణ, కనిచేటి గోపయ్య (గ్రామ కాంగ్రెసు ఎన్నికలసంఘాధ్యక్షుడు) అభ్యర్థి శ్రేష్ఠి కాంగ్రెసువిజయానికి తోడ్పడ వలసిందిగా కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు పేట బాపయ్య (ఎం.ఎల్.సి.) శ్రీ అప్పికట్ల జోసెఫ్ (ఎం.ఎల్.సి.) నందిగామ జగ్గయ్యపేట నియోజకవర్గాలలో పర్యటించి కాంగ్రెసు అభ్యర్థులు శ్రీయుతులు ఎ. సూర్య నారాయణ, శ్రేష్ఠి తాపున ప్రచారంచేశారు. ముఖ్యగా హరిజన, గిరిజన, క్రైస్తవ, సాంఘిక కార్యకర్తలు రాబోయే ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకే వోటు వేయాల్సిన ఆవశ్యకతను వారు ప్రచారం చేశారు. సుమారు 200 మంది హరిజన, గిరిజన, క్రైస్తవ, సాంఘిక కార్యకర్తలు ఈ సభలకు హాజరైనారు.

(శ్రీ జాషువ రామారావు స్వాగత పరికారు. శ్రీ పోపూరి పాపారావు వందనసమర్పణచేశారు.

ఉయ్యూరు నియోజకవర్గంలో

ఉయ్యూరునియోజకవర్గంలోనిహరిజనులు, క్రైస్తవులు అందరు కాంగ్రెసు అభ్యర్థులు శ్రీ కాకాని వెంకటరత్నం (అసెంబ్లీ), శ్రీ మాగంటి అంజిబాబు (లోకసభ)కే వోట్లు ఇచ్చి వారికి అఖండ విజయం చేకూర్చవలసిందిగా శ్రీయుతులు కంపా అజారయ్య, సాంగారావు, జి. గాంధియేలు, వి. చిన్నోదరావు, జె అండ్రూస్, అప్పికట్ల జోసెఫ్ ఉద్బోధించారు.

శ్రీ జోసెఫ్ (ఎం.ఎల్.సి.) నాయకత్వాన వారు కలవపాముల, మామిడికొండ, దావులూరు, నందమూరు, ఇందుపల్లి, వేమండ, మదిరిపాటు గ్రామాల్లో పర్యటించి ప్రజలకు కాంగ్రెసు సందేశాన్ని అందజేశారు.

ఒంగోలు ప్రాంతంలో

సంతనూతలపాడు నియోజక వర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ వి. సి. నేజరావు కాంగ్రెసు కార్యకర్తల సమావేశాలు ఏర్పాటు చేశారు. ఒంగోలు అసెంబ్లీ సీటుకు పోటీ చేస్తున్న శ్రీ చింతారావు దుర్గారెడ్డి, అనుసంధాన అభ్యర్థి శ్రీ సత్యాల్లారి ఆదిశేషయ్య కూడా ఊరూరా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు.

కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన శ్రీ ఎన్. సింగయ్య అధ్యక్షతను జరిగిన సభలో అతి వాద కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, మూదాల నారాయణ స్వామి, శ్రీ ఎన్. రంగారావు, శ్రీ తుమ్మల చెంచయ్య ప్రసంగిస్తూ కాంగ్రెసు పార్టీ పరిపాలనను విమర్శించారు. అతివాదకమ్యూనిస్టు అభ్యర్థిని బలపరచాలని కోరారు. ఒంగోలులో అసెంబ్లీకి శ్రీ ఎన్. సింగయ్య, లోకసభకు శ్రీ ఎం. నారాయణస్వామి, సంతనూతలపాడు అసెంబ్లీ సీటుకు శ్రీ తుమ్మల చెంచయ్య పోటీ చేస్తున్నారు.

కొత్తపేటలో ఎన్నికల ప్రచారం

అంబాజీపేట, జనవరి 9—కొత్తపేటలో ఇండిపెండెంట్ అభ్యర్థి మూర్తు మూలంగా, కాంగ్రెసు అభ్యర్థి పిన్ ఎస్ శ్రీ మంతెన వెంకటసూర్య నుబ్బరాజు ప్రతి గ్రామంలో పాద యాత్రచేస్తూ ఇంటింటికి వెళ్లి తమకు వోట్లను ఈయవలసినదిగా అభ్యర్థిస్తున్నారు.

కాంగ్రెసు అభ్యర్థి కాక, జన సంఘ శిక్షలు మొదలగు విషయములను వివరముగా అభ్యర్థిగా వ్యాయవాది శ్రీ భవిడిపాటి వెంకటరత్నం, ఇండిపెండెంట్‌గా శ్రీ వెంకట రత్నం స్థానే శ్రీ ముత్యాల సుబ్బారాయుడు పోటీ చేస్తున్నారు. కమ్యూనిస్టు పార్టీ వారు, అభ్యర్థి విషయంలో ఇంకా ఆలోచనలోనే ఉన్నారు.

కొత్తపేట నియోజకవర్గంలో వారం లోపలపాటు ఉధృత ప్రచారం సాగించి, సమయ అందాలతో వివిధ గ్రామాలు పర్యటించి, ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ప్రకటించిన శ్రీ నాగి దేవర వెంకటరత్నం, ఇప్పుడు పోటీనుంచి విరమించుకున్నట్లు ప్రకటించి, గత ఎన్నికలలో శ్రీ సుబ్బరాజుతో పోటీకి నిలబడి పోయిన శ్రీ ముత్యాల సుబ్బారాయుడిని బలపరచవలసినదిగా ప్రచారం సాగిస్తున్నారు. ఇప్పుడు శ్రీ గాలిదేవర వెంకటరత్నం బదులు, శ్రీ ముత్యాల సుబ్బారాయుడు, ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నారు. ఈ మేరకు 5వ తేదీన ప్రజా పార్టీ కార్యకర్త శ్రీ అబద్ బాషా శ్రీ రామమూర్తి ఇంట్లో జరిగిన సమావేశంలో నిర్ణయించారు.

తెనాలిలో యింటింటా కాంగ్రెస్ ప్రచారం

తెనాలి, జనవరి 10—తెనాలి అసెంబ్లీ నియోజకవర్గంలో, కాంగ్రెసు అభ్యర్థిని, శ్రీమతి దొడ్డవజేని ఇందిరాదేవి ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ప్రతి ఇంటికి తిరిగి స్త్రీలను, పురుషులను కలసి కాంగ్రెసుకు వోట్లిచ్చి తమను గెలిపించ వలసిందిగా వోట్లను అర్థించుచున్నది. దేవి చౌకు గంగమ్మపేట మొదలగు ప్రాంతాలలో ఆమె ప్రచారం ప్రారంభించింది. తాలూకా హైస్కూలు ఉపాధ్యాయ వర్గాన్ని మునిసిపల్ బాల బాలికల హైస్కూలు లోని ఉపాధ్యాయులను కలుసుకున్నారు. మార్గాను పేటలోని మెన్యూరు మర్చంట్సు అసోసియేషన్ సభ్యులందరూ శ్రీమతి ఇందిరను గెల్పించుటకు నిర్ణయించుకున్నారు. గుంటూరు ప్లాస్టిక్ తయారీ సంస్థ వారికి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగారిని గూడ గెలిపించుటకు నిశ్చయించింది. తెనాలి వర్తక, సంఘం పెద్దలు శ్రీమతి ఇందిరాదేవిని ప్రతి ఇంటికి తీసుకు వెళ్లి పరిచయం చేస్తున్నారు. నిన్నటి దినం రాత్రి 9 గంటలకు స్వర్గీయ అలపాటి కుటుంబం నివసించిన పసర్లపూడి గృహంలో పట్టణంలోని అన్ని వర్గాలకు చెందిన నారు దూరా కలసి సమావేశం అరుపుకున్నారు. దీక్షలో శ్రీమతి ఇందిరాదేవిని గెల్పించి తెనాలి కాంగ్రెసుకు కంచుకోటగా తీర్చి దిద్దిన స్వర్గీయ అలపాటి పరవడిలో పడ వలసిన దీక్ష వహించారు. శ్రీమతి ఇందిరా దేవి అందరికి తమ కృతజ్ఞతాభి వందనా లర్పించారు. (స్వ.వి.)

పెనుగొండలో

8వ తేదీ రాత్రి గం. 8.00 లకు పెనుగొండ పట్టణములో మండలి కాంగ్రెసు యూజమ్యమున జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శాసనసభ్యులు శ్రీ అల్లూరి బాపిరాజు అధ్యక్షతను బహిరంగసభ జరుపబడింది. పట్టణములోని ప్రజలు, పరిసర గ్రామ ప్రజలు వేలాదిమంది సభలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ సహకార శాఖామాత్యులు శ్రీ తోట రామస్వామి, పార్లమెంటు అభ్యర్థి దాట్ల బలరామరాజు, అసెంబ్లీ అభ్యర్థి శ్రీ జవ్వాది లక్ష్మయ్య నాయుడు, కలిదిండి సత్యనారాయణరాజు ఉపన్యసించారు. అంతకు ముందు గ్రామ ప్రజలంతా బ్యాండువాయిద్యములతో నాయకులకు స్వాగత సత్కారములు చేశారు. తదుపరి పెరవలి సమితి బాలురపాఠశాల మాతృ భవనమునందు మంత్రివర్యులు శ్రీ తోటరామస్వామి ఆవిష్కరించారు. హరిజనవాడలో యీ కాంగ్రెసు నాయకుల సమక్షములో కాంగ్రెసు జండా ప్రతిష్ఠాపన హరిజనపెద్దచే జరుపబడెను.

ఇండవలి గ్రామములో

ఇండవల్లి గ్రామములో 8వ తేదీన మధ్యాహ్నం గం. 4.00లకు కాంగ్రెసు ఎన్నికల ప్రచారసభ శ్రీ భూపతిరాజు సుబ్బరాజు అధ్యక్షతను జరుపబడెను. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ వి. బి. రాజు, సహకారశాఖామాత్యులు శ్రీ తోట రామస్వామి, పార్లమెంటు అభ్యర్థి దాట్ల బలరామరాజు, అసెంబ్లీ అభ్యర్థి శ్రీ జవ్వాది లక్ష్మయ్యనాయుడు, కాంగ్రెసు కార్యకర్త శ్రీ కలిదిండి సత్యనారాయణరాజు తదితర ప్రముఖులు, కాంగ్రెసు ఆశయములు, ప్రణాళికలు మొదలగు విషయములను వివరముగా తెలియపర్చుతూ, ప్రతిపక్షాలను నిశితముగా విమర్శించారు. కాంగ్రెసును బలపర్చవలసి ఆవశ్యకతను నొక్కి వక్కాణించారు. గ్రామము లోని అన్ని వర్గాలవారు కులాలవారు కదు ఉత్సాహముతో యీ కార్యక్రమములో పాల్గొన్నారు. కాంగ్రెసు విజయమే తమ లక్ష్యమని తెలియపర్చే నినాదాలతో సభ ముగిసింది.

పెరవలి

పెరవలి గ్రామములో 8వ తేదీ సాయంకాలము గం. 6—00 లకు గ్రామ సర్పంచ్ శ్రీ బుర్రన వెంకటస్వామి అధ్యక్షతను బహిరంగ సభ జరుపబడెను. సభకు గ్రామములోని పిన్నలు, పెద్దలు అన్ని వర్గములవారు కులాలవారు పోటెత్తి కాంగ్రెసు నాయకుల సందేశములను విన్నారు. సభలో ఆంధ్రప్రదేశ్ సహకారశాఖామాత్యులు శ్రీ తోట రామస్వామి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ వి. బి. రాజు, అసెంబ్లీ అభ్యర్థి జవ్వాది లక్ష్మయ్య, పార్లమెంటు అభ్యర్థి శ్రీ దాట్ల బలరామరాజు, జిల్లా పరిషత్ చైర్మన్ చేగొండి హరిబాబు, కాంగ్రెసు పార్టీని గెలిపించవలసిన ఆవశ్యకతను, కాంగ్రెసువచ్చి యింతవరకు ప్రజలకు చేసిన మంచిని వివరిస్తూ ప్రతిపక్షాలను నిశితముగా విమర్శించారు. అంతకుముందు మంత్రివర్యులు కాంగ్రెసు ఎన్నికల కార్యాలయమును ప్రారంభించారు.

దేశదౌన్నత్యం, భరత సంస్కృతి రక్షణే జనసంఘం లక్ష్యం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

గుంటూరు, జనవరి 14—దేశ రక్షణ కోసం, ఉద్యోగకోసం, భారతీయ సంస్కృతి పరిరక్షణకోసం కృషి చేయడమే భారతీయ జనసంఘం ఆశయమని భారతీయ జనసంఘం ఉపాధ్యక్షుడు, గుంటూరు పట్టణ శాసన సభ నియోజకవర్గంలో జనసంఘం అభ్యర్థి అయిన శ్రీ జూపూడి యజ్ఞ నారాయణ నిన్న భక్తుడ ఒక సభలో ఉద్ఘాటించారు. మ్యూనిస్పల్ హైస్కూలులో జరిగిన జన సంఘం ఎన్నికల ప్రచార సభలో శ్రీ యజ్ఞ నారాయణ ప్రసంగిస్తూ ప్రజలకు వేలు చేసే పథకాలు అమలు జరిగేటట్లు చూడడమే తమ పార్టీ ధ్యేయమని వివరించారు.

దేశంకోసం ఎట్టి త్యాగాలైనా చేయడానికి జనసంఘం కార్యకర్తలు సంసిద్ధంగా వున్నారనే విషయం పాక్ పోరాట సమయంలో బుజువైనదని ఆయన వివరించారు.

ఈ సభకు డాక్టర్ జి. వి. కృష్ణారావు అధ్యక్షత వహించారు. పట్టణంలో వివిధ వర్గాలకు చెందిన 500 మందికి పైగా ప్రముఖులు హాజరయ్యారు. గుంటూరు గ్రామీణ నియోజకవర్గం జనసంఘం అభ్యర్థి శ్రీ నై. వెంకటేశ్వరావు, శ్రీ జి. వి. ఎల్. నరసింహారావు ప్రభృతులు ప్రసంగించారు. సభలో జన సంఘం ఎన్నికల నిధికి పదునాలు వీరాలు పోగయినట్లు ప్రకటించారు.

టూబాకో ఎంప్లాయీస్ యూనియన్ సభలో కూడా శ్రీ యజ్ఞ నారాయణ ప్రసంగిస్తూ, జనసంఘం అభ్యర్థుల విజయానికి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సభలో శ్రీ మంచాల శ్రీరామమూర్తి ప్రభృతులు కూడా ప్రసంగించారు.

ఆంధ్ర ప్రాంతం జన సంఘం మహిళా విభాగ కన్వీనర్ శ్రీమతి జూపూడి హైమవతి ఆధ్వర్యాన గుంటూరు పట్టణ మహిళా జనసంఘం సభ్యురాండ్రు పట్టణములో వివిధ పేటలు తిరిగి మహిళలను కలుసుకొని జనసంఘం ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెసు ప్రభుత్వం అనుసరిస్తున్న కుటుంబ నియంత్రణవలన మహిళలకు సంభవిస్తున్న అనారోగ్యము, దేశ ఆర్థిక దుస్థితి, పంపిణీ విధానంలో లోపములు గురించి వీరు వోట్లకు వివరించారు. జనసంఘం అభ్యర్థులకు వోట్లు యిచ్చి గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసును గద్దెదింపాలి

జనసంఘ నాయకులు ఉపాధ్యాయ పసంగం

(స్వకీయ విలేఖరి)

బాపట్ల, జనవరి 10 : "గత 20 ఏండ్లుగా దేశపాలనలో వున్న కాంగ్రెసు చేయరాని పనులు చేయటం, చేయవలసిన పాట విషయంలో అశ్రద్ధ చేయటం ద్వారా ప్రజా విశ్వాసాన్ని కోల్పోయింది. దేశ సుస్థిరతను, సౌభాగ్యాన్ని రక్షించేటందుకు కాంగ్రెసు పార్టీని ఎన్నికలలో అధికారం నుండి తొలగించటం ఎంతైనా అవసరం" అని భారతీయ జనసంఘ కార్యదర్శి శ్రీ పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ నిన్న సాయంత్రం పాస్కులో జరిగిన బహిరంగ సభలో అన్నారు.

వారు యింకా యిలా చెప్పారు :

"కమ్యూనిస్టులు దేశం చిక్కులలో ఉన్నప్పుడు శత్రు పక్షాన చేరడం కారణంగా అది జాతీయ పార్టీగా గుర్తించ వలసిన అవసరం లేదు."

"కాంగ్రెసు ప్రజా విశ్వాసాన్ని కోల్పోయినదానికి తార్కాణంగా ఇటీవల దేశములో సర్వత్రా అసంతృప్తి, ఆందోళనలు చెలరేగడం తెలిసిన విషయమే. బీహార్ కళాశాల ఆవరణలో జరిగిన పోలీసు కాల్పులపై న్యాయ విచారణకు జరిగిన ఆందోళనకు తిగ్గి పోలీసు కాల్పులతో సమాధానం ఇచ్చింది ఈ కాంగ్రెసు ప్రభుత్వం."

"అప్పులు తెచ్చి దేశాన్ని రుణాలపాలు చేసి, దేశ ప్రజలకు ఆహార కొరత నివారించ లేక పోయింది పరిపాలనా పార్టీ."

కచ్ తగాదాను మధ్యవర్తిత్వానికి నంప తలియపర్చుతూ, ప్రతిపక్షాలను నిశితముగా విమర్శించారు. కాంగ్రెసును బలపర్చవలసి ఆవశ్యకతను నొక్కి వక్కాణించారు. గ్రామము లోని అన్ని వర్గాలవారు కులాలవారు కదు ఉత్సాహముతో యీ కార్యక్రమములో పాల్గొన్నారు. కాంగ్రెసు విజయమే తమ లక్ష్యమని తెలియపర్చే నినాదాలతో సభ ముగిసింది.

పెరవలి

పెరవలి గ్రామములో 8వ తేదీ సాయంకాలము గం. 6—00 లకు గ్రామ సర్పంచ్ శ్రీ బుర్రన వెంకటస్వామి అధ్యక్షతను బహిరంగ సభ జరుపబడెను. సభకు గ్రామములోని పిన్నలు, పెద్దలు అన్ని వర్గములవారు కులాలవారు పోటెత్తి కాంగ్రెసు నాయకుల సందేశములను విన్నారు. సభలో ఆంధ్రప్రదేశ్ సహకారశాఖామాత్యులు శ్రీ తోట రామస్వామి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ వి. బి. రాజు, అసెంబ్లీ అభ్యర్థి జవ్వాది లక్ష్మయ్య, పార్లమెంటు అభ్యర్థి శ్రీ దాట్ల బలరామరాజు, జిల్లా పరిషత్ చైర్మన్ చేగొండి హరిబాబు, కాంగ్రెసు పార్టీని గెలిపించవలసిన ఆవశ్యకతను, కాంగ్రెసువచ్చి యింతవరకు ప్రజలకు చేసిన మంచిని వివరిస్తూ ప్రతిపక్షాలను నిశితముగా విమర్శించారు. అంతకుముందు మంత్రివర్యులు కాంగ్రెసు ఎన్నికల కార్యాలయమును ప్రారంభించారు.

గుంటూరు లోక్‌సభ సానం

స్వతంత్ర అభ్యర్థిగా గోవిందరావు పోటీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

గుంటూరు, జనవరి 14—గుంటూరు లోకసభ నియోజక వర్గానికి ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు శ్రీ వి. గోవిందరావు నేడిక్కడ ఒక ప్రకటన చేశారు. శ్రీ గోవిందరావు స్వతంత్ర పార్టీ ప్రముఖులు. గుంటూరు లోక్ సభ స్థానానికి అభిజాత అభ్యర్థిని నిలపడంలో జిల్లా స్వతంత్ర పార్టీ నిలవలేకుండటం శ్రీ గోవిందరావు ఆ ప్రకటనలో తెలియజేశారు. స్వతంత్ర పార్టీ

చైనాలో మావో ప్రత్యర్థుల అణచివేత: సైన్యానికి ఉద్వర్యు

టోక్యో, జనవరి 14 :

చైనాలోని మావో వ్యతిరేక శక్తులను అణచివేయవలసిందిగా సైనిక దళాలతో ఏళ్ళ, లన్ని విప్లవకర శక్తులకు, చైనీస్ కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు మావోసే టుంగ్‌కు అనుకూలంగావున్నవర్గం నిన్న పెకింగ్‌లో విజ్ఞప్తిచేస్తూ విస్తృతమైన ప్రకటన చేసింది.

చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ, స్టేట్ కౌన్సిల్, పార్టీ సైనిక దళ కమిటీ, సాంస్కృతిక విప్లవ కార్యకర్తల తీవ్ర సంయుక్తంగా ఈ ప్రకటన వెలువడింది. ఈ ప్రకటనను పెకింగ్ రేడియో ప్రసారంచేసింది. షాంఘై నగరంలోని 32 విప్లవకర సంఘాలకు ఈ విజ్ఞప్తి ఉద్దేశించబడింది.

ఉత్పత్తిని దెబ్బతీయాలని కుట్ర పన్నిన మావో వ్యతిరేక శక్తులకు వ్యతిరేకంగా షాంఘై నగరంలోని విప్లవ కార్మికులు పోరాటానికి నాయకత్వం వహిస్తున్నారు.

షాంఘై కార్మికుల చర్యలను పెకింగ్ సంయుక్త ప్రకటన అభినందిస్తూ, వీరిని ఇతర నగరాలలోని కార్మికులుకూడా ఆదర్శంగా తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది.

ఉత్పత్తికి ద్రోహం తలపెట్టి, షాంఘై నగరంలో నీరు, విద్యుచ్ఛక్తి సరఫరాను నిలిపివేసి, రవాణాను స్తంభింపజేసిన షాంఘై నగర కమిటీ నాయకుల కుట్రను భగ్నం చేయడానికి తక్షణ చర్యలు గైకొనవలసిందిగా నగర విప్లవ సంఘాలు కార్మికులకు సంయుక్తంగా విజ్ఞప్తి చేశాయి.

షాంఘైలో కొట్లాటలు జరిగినట్లు గత సోమవారంనాడు వీధులు డెయిలీ ప్రకటించింది.

చైనా పూర్వపు రాజధాని నాన్‌కింగ్ నగర్వాల్ లీషెన్‌పీ అనుకూల వర్గాలు స్వతంత్ర పరరుకున్నవని గత ఆదివారంనాడు రెడ్ గార్డ్‌లు పెకింగ్‌లో ప్రకటించారు.

షాంఘై నగర కమిటీలోని కొంతమంది నాయకులుతమ అధికారాన్నినిలబెట్టు కునేందుకు విప్లవ కార్మికోద్యమాన్ని అణచివేయడానికి కుట్రలు పన్నారని, సాంస్కృతిక విప్లవాన్ని, శ్రామిక వర్గ నియంత్రణాన్ని బలోపేతం చేసే ఖిద్రోహ తత్వానికు ప్రాధాన్యత షాంఘై విప్లవ సంఘాల ప్రకటనలో వివరించబడింది.

షాంఘైలో కొట్లాటలు జరిగినట్లు గత సోమవారంనాడు వీధులు డెయిలీ ప్రకటించింది.

చైనా పూర్వపు రాజధాని నాన్‌కింగ్ నగర్వాల్ లీషెన్‌పీ అనుకూల వర్గాలు స్వతంత్ర పరరుకున్నవని గత ఆదివారంనాడు రెడ్ గార్డ్‌లు పెకింగ్‌లో ప్రకటించారు.

షాంఘై నగర కమిటీలోని కొంతమంది నాయకులుతమ అధికారాన్నినిలబెట్టు కునేందుకు విప్లవ కార్మికోద్యమాన్ని అణచివేయడానికి కుట్రలు పన్నారని, సాంస్కృతిక విప్లవాన్ని, శ్రామిక వర్గ నియంత్రణాన్ని బలోపేతం చేసే ఖిద్రోహ తత్వానికు ప్రాధాన్యత షాంఘై విప్లవ సంఘాల ప్రకటనలో వివరించబడింది.

మావోను వ్యతిరేకించే నగర ఫార్టీ కమిటీ పాయకులను ఖిభులలో నిన్న ప్రజల్లోకి తీసుకువచ్చారు. వారి పెడలో వారి పేర్లు, చేసిన నేరాలు తెలిపే అట్టలను తగిలించారు.

సైనిక దళాలపై మావో కంట్రోలు

సాంస్కృతిక విప్లవం పట్ల సైనిక దళాలలో కొంత అసంతృప్తి, కనిపించినందువల్ల మావోసేటుంగ్ సైనిక దళాలను మరింత అదుపులో పెట్టే చర్యలు తీసుకుంటున్నారు.

ఇందు నిమిత్తం ఆయన ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీ మావో భార్య చియాంగ్ చింగ్‌కు కూడా సభ్యత్వ మివ్వబడింది. ప్రస్తుతం అధికార కోసం జరుగుతున్న పోరాటంలో ఈ కమిటీ కీలక మైన పాత్ర నిర్వహించగలదని భావిస్తున్నారు.

సైన్యాధికారులలో కూడా కొద్దిమంది బూర్జువా అనుకూల వ్యక్తులు కలరని సైనిక దళాల వ్యతిరేక నిన్న తన సాధికారంలో పేర్కొన్నది. మావో భార్య ఈ కొత్త కమిటీ సంబంధంగా కూడా వ్యవహరిస్తుంది. ఈ కమిటీ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ ప్రత్యక్షాధీనంలో వుంటుంది. మాసియాంగ్ చెన్‌ను కమిటీ అధ్యక్షుడుగా నియమించారు. సైన్యంలో సాంస్కృతిక విప్లవాన్ని అమలు పరచడం ఈ కమిటీ కర్తవ్యం.

పెకింగ్‌లో ప్రశాంత పరిస్థితి

కార్మికులు ఎవరి పనులకు వారు తిరిగి వెళ్ళవలసిందిగా విజ్ఞప్తి చేసిన పోస్టర్లు కనిపించాయి. అదే సమయంలో సాంస్కృతిక విప్లవాన్ని మరింత కృతనిశ్చయంతో అమలు పరచాలని కూడా పోస్టర్లపై వ్రాయబడింది.

పెకింగ్‌లోని కార్మికుల స్థితియంలో లక్ష మంది పెద్ద ప్రదర్శన అంగీ మావోను బలపరుస్తూ నినాదాలు చేశారు.

లియుషావ్‌చీ ఉత్మ విమర్శ ఉపసంహరణ

టోక్యో, జనవరి 14 : విప్లవ సందేశాన్ని ప్రజా బాహుళ్యానికి అందజేసే నిమిత్తం దేశంలోని వివిధ ప్రాంతాలు పార్టీ కార్యకర్తలను పంపటంలో తప్పనిసరిదని పేర్కొంటూ, ప్రభుత్వాధినేత లియుషావ్‌చీ చైనా కమ్యూనిస్టుపార్టీకి ఒక సందేశం పంపారని, ఇటీవల అక్టోబరు మాసంలో తాము చేసుకున్న ఆత్మ విమర్శను ఉపసంహరించుకోవడానికి ఆయన చేసిన ప్రభుత్వమని పెకింగ్‌నుంచి జపాన్ పత్రికావిలేకరులు పంపిన వార్తలు తెల్పుతున్నాయి.

పెకింగ్‌లో నేడు కనిపించిన పోస్టర్లను ఈ వార్తలు ఉటంకించాయి.

గత అక్టోబరు మాసంలో రెడ్‌గార్డ్ లు, మావో వర్గం నాయకుల వత్తిడికి లోనై లియుషావ్‌చీ ఆత్మవిమర్శకు పాల్పడ్డారు.

లిఖిత, ఆ విమర్శను ఇప్పుడు ఉపసంహరించుకోవడాన్ని బట్టి, మావోను తుదముట్టించి ఇదుర్కొనడానికి ఆయన నిర్ణయించుకున్నట్లు పరిశీలకులు వ్యాఖ్యానించారు.

చూటేపై విమర్శ

చైనా విప్లవ యోధులలో ఒకరైన చూటేను విమర్శిస్తూ నేడు ఇక్కడ పోస్టర్లు వెలిశాయి.

చూటే వయస్సు 80 సంవత్సరాలు. గుటఆగస్టు మాసంలో జరిగిన కమ్యూనిస్టుపార్టీ 11వ మహాసభకు సంబంధించిన పొలిట్ బ్యూరో శాశ్వత సంఘంలో ఆయన ఒక సభ్యుడు. దరిమిలా ఆయన వృద్ధాప్యం మూలముగా తిక్కిలరయ్యారని భావించబడింది.

పెకింగ్‌లోని కార్మికుల స్థితియంలో లక్ష మంది పెద్ద ప్రదర్శన అంగీ మావోను బలపరుస్తూ నినాదాలు చేశారు.

లియుషావ్‌చీ ఉత్మ విమర్శ ఉపసంహరణ

టోక్యో, జనవరి 14 : విప్లవ సందేశాన్ని ప్రజా బాహుళ్యానికి అందజేసే నిమిత్తం దేశంలోని వివిధ ప్రాంతాలు పార్టీ కార్యకర్తలను పంపటంలో తప్పనిసరిదని పేర్కొంటూ, ప్రభుత్వాధినేత లియుషావ్‌చీ చైనా కమ్యూనిస్టుపార్టీకి ఒక సందేశం పంపారని, ఇటీవల అక్టోబరు మాసంలో తాము చేసుకున్న ఆత్మ విమర్శను ఉపసంహరించుకోవడానికి ఆయన చేసిన ప్రభుత్వమని పెకింగ్‌నుంచి జపాన్ పత్రికావిలేకరులు పంపిన వార్తలు తెల్పుతున్నాయి.

పెకింగ్‌లో నేడు కనిపించిన పోస్టర్లను ఈ వార్తలు ఉటంకించాయి.

గత అక్టోబరు మాసంలో రెడ్‌గార్డ్ లు, మావో వర్గం నాయకుల వత్తిడికి లోనై లియుషావ్‌చీ ఆత్మవిమర్శకు పాల్పడ్డారు.

లిఖిత, ఆ విమర్శను ఇప్పుడు ఉపసంహరించుకోవడాన్ని బట్టి, మావోను తుదముట్టించి ఇదుర్కొనడానికి ఆయన నిర్ణయించుకున్నట్లు పరిశీలకులు వ్యాఖ్యానించారు.

చూటేపై విమర్శ

చైనా విప్లవ యోధులలో ఒకరైన చూటేను విమర్శిస్తూ నేడు ఇక్కడ పోస్టర్లు వెలిశాయి.

చూటే వయస్సు 80 సంవత్సరాలు. గుటఆగస్టు మాసంలో జరిగిన కమ్యూనిస్టుపార్టీ 11వ మహాసభకు సంబంధించిన పొలిట్ బ్యూరో శాశ్వత సంఘంలో ఆయన ఒక సభ్యుడు. దరిమిలా ఆయన వృద్ధాప్యం మూలముగా తిక్కిలరయ్యారని భావించబడింది.

నేటి పోస్టర్లు "చూటే నశించాలి" అని నినాదం ఇచ్చి, కేంద్ర నాయకుడుగా ఉన్నదని ఇప్పుడు ఆయన విమర్శించారు.

పెకింగ్ వీధులలో సైనికుల ఊరేగింపు

సైన్యంలో సాంస్కృతిక విప్లవం విభాగం ఏర్పాటు అయినందుకు హర్షం వ్యక్తంచేస్తూ పెకింగ్ నగరవీధులలో సైన్యమంతటికి సైనికులు తం13వ తేదీన వూరేగింపుగా వెళ్లారు.

పెకింగ్‌కు మావో వ్యతిరేక రెడ్‌గార్డులు

హాంగ్‌కాంగ్, జనవరి 14 : మావో అనుయాయులను ప్రతిఘటించేందుకు కియాంగ్ సిలాక్షన్ పార్టీ "మావోవ్యతిరేక రెడ్‌గార్డ్"ను పెకింగ్‌కు పంపినట్లు నమ్మదగిన వార్తా సంస్థ వేటు తెలియజేసి ది.

నానకింగ్ నగర రవాణా కంపెనీలో మావో

అల్లరిపల్లె మొరార్జీ సభకు అంతరాయం

మాంఘీర్‌లో సంఘటన

మాంఘీర్, జనవరి 14 : పోలీసుల టవున్ హాలులో జరిగిన ఎన్నికల సభలో శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రసంగిస్తున్న సమయంలో కొంతమంది ప్రజలు పెద్దగా కేకలు, పెద్దలు మొరుగుతూ, 'కాంగ్రెస్ ముర్దాబాద్' అనే నినాదాలు చేసి, మైక్రోఫోన్ ఎదుట డిస్టర్బెన్సు చేయడం వల్ల శ్రీ మొరార్జీ తన ప్రసంగాన్ని ఆపివేసి వెళ్ళిపోయారు.

బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేంద్ర మిశ్రా మొదట వేదిక ఎక్కి, ప్రశాంతంగా ఉండవలసిందిగా ప్రేక్షకులను కోరారు కాని అయన మాటలను వారు లక్ష్యపెట్టలేదు.

అప్పుడు పెద్దకు శ్రీ మొరార్జీ వచ్చారు. దానితో అల్లరి ప్రారంభమయ్యాయి. తుదకు సభ జరగకుండా పోయింది.

టవున్ హాలులోని సర్క్యూట్ అవుసుకు మొరార్జీ వెడుతుండగా, అయన కారు కూడా రాళ్ళు రువ్వారు.

అల్లరి: మొరార్జీ అసహనం

ఇది వరలో కొన్ని ఎన్నికల సభలలో అల్లరులు, దుర్వర్తనాలు జరిగాయి కని అవి కారుపై రాళ్ళు రువ్వడం లేదనే ప్రదేశం అని శ్రీ మొరార్జీ దేశాయ్ పత్రికల వారితో వ్యాఖ్యానించారు.

ఎన్నికలలో కాంగ్రెస్‌పై పోటు చేస్తున్న వారే ఈ అల్లరి చేయించారని ప్రజలు తెలుస్తోందని అయన అన్నారు.

కాంగ్రెస్‌ను వీడింద గల శక్తి తగ్గిందని వారు భావిస్తే అ విధంగా ఎన్నికలలో చేయడానికి పూర్తి అవకాశాలు గలవని కాని అల్లరిని చేయడం వంటివి ప్రజాస్వామ్యంలో చాలా చెడ్డ సంప్రదాయాలని శ్రీ మొరార్జీ అన్నారు. ఇలాంటి సమయాలలో వోటర్లు ప్రజాస్వామ్యం పనిచేయనివ్వ నిర్ణయించి వచ్చి ఉన్నదన్నారు.

ఈ చర్యలు వాటిని తల పెట్టిన వారికి కీడు కలుగ జేయ గలవని, ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించే శక్తి గల కాంగ్రెసే పార్టీనే ప్రజలు సమర్థించ వలసి ఉన్నదనీ అయన అన్నారు.

మావో విధానాలు వినాశనకరం

బ్రెజ్‌నేవ్ విమర్శ: చైనా సరిహద్దుపట్ల రష్యన్ సాయుధుల ప్రమత్తత

మాస్కో, జనవరి 14—

మావో సేటుంగ్ విధానాలు చైనాలో నిజమైన కమ్యూనిస్టులకు వినాశకరమైనవిగా ఉన్నవని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్ నిన్న వ్యాఖ్యానించారు.

పెకింగు ప్రస్తుత నాయకులు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం విజయానికి ఆటంకం కల్పిస్తున్నారనీ, ఆ ఉద్యమం "కాళ్ళ కింద పాలను వారు చిన్నాభిన్నం చేస్తున్నారు"నీ కూడా శ్రీ బ్రెజ్నేవ్ అన్నారు.

పెకింగ్ వైఖరి, యుద్ధంలో తీక్కుకున్న లియుత్సాయిల శ్రేయోభిలాషిగాను, సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా సమైక్య సంఘటన ఏర్పాటుకు అవరోధం కల్పించేదిగాను ఉన్నదని అయన విమర్శించారు.

ఖ్రుష్చేవ్, అయన వర్గం అనుసరిస్తున్న సోవియట్ వ్యతిరేక, శాత్రుహ్రకార పూరితమైన విధానాలు, ఇప్పుడు ప్రమాదకరమైన సరళలో ప్రవేశించాయని, చైనా సాంస్కృతిక విప్లవాన్ని బట్టి వెల్లడి అయినట్లు శ్రీ బ్రెజ్నేవ్ కేంద్ర రష్యాలో గోర్కీపట్టణ ఎన్నికైన ఒక సభలో ప్రసంగిస్తూ అన్నారు.

చైనా సరిహద్దులో రష్యన్ అప్రమత్తత

సోవియట్ ప్రధాన మంత్రి శ్రీ అలెక్సీకోసిగిన్ చైనా సరిహద్దుకు 60 కి.మీ. దూరంలో నిన్న ఏర్పాటైన ఒక సమావేశంలో పెకింగ్ విధానాలను దుయ్యబట్టి, ఆ సరిహద్దు ప్రాంతంలో క్రెమ్లిన్ అప్రమత్తంగా ఉన్నట్లు స్పష్టం చేశారు.

ఖబరోవ్స్కులో జరిగిన ఈ సమావేశంలో స్థానిక కమ్యూనిస్టు నాయకులు సరిహద్దుపాత్రపూర్వ ఉన్న సోవియట్ సైనికాధికారులు పాల్గొన్నారు.

క్రెమ్లిన్ వాయకులు తమ విధానాలను ప్రజలకు వివరించేందుకు గత వారం లోపలలో దేశవ్యాప్తంగా నిర్వహించిన 30 సమావేశాలలో ఇవి ఒకటి.

చైనా విధానాలు మార్క్సిజం—లెనినిజంకు కొత్తగా ఏర్పడిన మచ్చు అని పేర్కొంటూ, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం గత నెలలో చేసిన విమర్శను ఈ సమావేశాలలో వివరించారు.

శ్రీ కోసిగిన్ ఫ్లాడివోస్టాక్‌కు సుమారు 12 వ తేదిన లుక్కడక వచ్చారు. అయన గత వారం రోజులుగా పర్యటిస్తున్నారు.

పసిఫిక్‌వ్యూలో వస్తుడు, ఈ ప్రదేశాన్ని అయన శ్రీ ఫిమిటి ఫిలియూనిస్కీ నౌకాశ్రయంలో ఇర్కుట్‌స్కవద్ద నిన్న ఏర్పాటైన ఒక సమావేశంలో ప్రసంగించారు.

రష్యా నాయకులకు కనువిప్పు

శ్రీ కృష్ణుడు నిష్క్రమణానంతరం చైనాతో తమ సంబంధాలు మెరుగుపడాయని ఆశించిన సోవియట్ వర్గాలకు ఇప్పుడు పూర్తిగా కనువిప్పు అయిందనీ చైనా నాయకులు ఇటీవల నిర్వహిస్తున్న కార్యకలాపాలను "సోవియట్ వ్యతిరేక విధానాలుగా" వారు పరిగణిస్తున్నారనీ పి. టి. ఐ. విలేకరి వ్రాశారు.

కృష్ణుడు హయాంలో బాహాటంగా జరిగిన నాడు ప్రతి వారాల భగ్నమై అని సోవియట్ యూనియన్—చైనాల మధ్య కల సంబంధాలలో పెక్కు విషయాలు జటిలమయ్యాయి. దరిమిలా సోవియట్ నాయకులు తమకు తాము ఎంతో నిగ్రహాన్ని ప్రదర్శించారు. చైనా నాయకులు వదే పదే కవ్వించినప్పటికీ, కూడా వారు ఎరుపెక్కంగా మాట్లాడలేదు.

ఇప్పుడు సోవియట్ యూనియన్ సహనం పూర్తిగా అంతరించిపోయింది.

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంత కర్త శ్రీ పైట్కేల్ మస్లోవ్ ఇటీవల చేసిన ఒక ప్రసంగంలో "చైనాకు ఏనాటికైనా ఇంగిత జ్ఞానం కలుగకపోతే" తన ఆశాభావం వ్యక్తం చేశారు. మావో, అయన అనుయాయులు చైనా ప్రజలకు నూరుపుట్టిన దారి, యావత్తు కమ్యూనిస్టు ఉద్యమానికే తీవ్ర పరిణామాలు తెచ్చిపెట్టగలదని సోవియట్ వాయకులు భావిస్తున్నట్లు శ్రీ మస్లోవ్ తమ తన వ్యాఖ్యల్లో వెలిబుచ్చారు. ఇక్కడ విదేశ పరిశీలకులు పేర్కొన్నారు.

ప్రాచ్యదేశాల రాజకీయ విషయాలవ్యాఖ్యాత శ్రీ మాక్సిమ్ కోస్కిన్ "మావోసుంగుకు వర్గ కలిగిన ప్రమాదం" అన్న శీర్షికతో జరుగుతోంది అన్న పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ, "1966సంవత్సరంలో ప్రారంభ కమ్యూనిస్టు ఉద్యమం తీవ్రమైన పరీక్షనను ఎదుర్కోవలసి వచ్చింది" అని తెల్పారు.

"మావో సేటుంగ్ అయన వర్గం భౌగోళికపాలవల్ల కలిగే నష్టాలు" శీర్షికతో రాజాలు సూచించినట్లు మనుయం వచ్చినదని కూడా శ్రీ అల్లాబోర్కో పేర్కొన్నారు.

కూ వు సే టు లంగ్ భార్య చైనా నాయకులను, వేధాన్నలను "హత్యా కాండను" ఖండించాలంటూ ప్రత్యేక పత్రికలు ప్రచురించాయి.



చలిగాలి మీ వ్యాధి నిరోధక శక్తిని తగ్గిస్తుంది. ముక్కులోపలి చర్మంలోని వ్యాధి నిరోధకాలన్నీ నీరసించిపోతాయి. సాధారణ జలుబులకు మూలకారణ మనబడే విషక్రిములు నాశకా నిరోధకాలను దాటి ముక్కు లోపలి చర్మాన్ని ప్రవేశించేస్తాయి. ఇక్కడ అవి ఎక్కువగా జనింపజేయడంవల్ల ముక్కు ఓరుతూ ఉంటుంది.

కాని మీరు బాధపడవలసిందేనా?

సాధారణ జలుబు అకు నివారణ ఇంకా కనిపెట్టలేదు. కనీసం మీరు చేయగలిగిందేమంటే చలిగాలి తగలకుండా వెచ్చని దుస్తులు వేసుకొని జలుబును ఎక్కువపరిచే దుమ్ము, చలిగాలి తగలకుండా పూర్తిగా విశ్రమించడమే. ఏది ఎలాఉన్నా, పడిశం జలుబు ఉన్నప్పటికీ, ముక్కు దిబ్బడను పోగొట్టుకోవచ్చు.

నాసల్-సైనస్ డీ-కన్‌జస్టెంట్

అమృతాంజన్ లిమిటెడ్‌వారి ఇన్‌హేలర్ త్వరగా గుణాన్నిచ్చే 'నాసల్-సైనస్ డి-కన్‌జస్టెంట్' ముక్కు దిబ్బడను తగ్గిస్తుంది. అమోఘంగా పనిచేసే మందుల మిశ్రమంతో కలిసి తయారైన ఈ ఇన్‌హేలర్ ముక్కు దిబ్బడ తగ్గిపోయి హాయిగా గాలిని పీల్చుకోవడానికి ప్రయోజనకరమైనదిగా ఉపకరిస్తుంది. అప్పుడప్పుడు అమృతాంజన్ లిమిటెడ్‌వారి ఇన్‌హేలర్‌లో కొద్ది పరిమాణంలో మందులను వీల్చడంవల్ల హాయిగా ఉంటుంది. పరిస్థితి అజాగ్రత్త తీసుకుంటే జలుబు తగ్గిపోతుంది.

చలికాలం తేమకి అమృతాంజన్ లిమిటెడ్‌వారి ఇన్‌హేలర్ అవసరానికి అరుదుబాటుగా ఉంచండి.

అమృతాంజన్ లిమిటెడ్‌వారి ఇన్‌హేలర్ ఎక్కువగా గుణాన్ని కలిగించే నాసల్-సైనస్ డి-కన్‌జస్టెంట్

అమృతాంజన్ లిమిటెడ్ మద్రాసు • బొంబాయి • కలకత్తా • ఢిల్లీ

AMRUTANJAN

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 2

Applications are Invited for undermentioned posts. Age as on 1.1.67 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable up to 45 years for displaced persons from East Pakistan who migrated on or after 1.1.64 and repatriates from Burma and Ceylon who migrated on or after 1.6.63 and 1.11.64 respectively. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self-addressed unstamped envelopes for each post at least of size 23 × 10 cms indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bona fide displaced persons from East Pakistan who migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes), 13th February, 1967 (27th February, 1967 for applicants from abroad). Treasury receipts not acceptable.

Posts at S. Nos. 3 and 6 permanent. Posts at S. Nos. 4, 5 and 14 temporary but likely to be made permanent. Posts at S. Nos. 9, 10, 11 and 12 temporary but likely to continue indefinitely. Posts at S. Nos. 2, 7, 8 and 13 temporary but likely to continue. Post at S. No. 1 temporary.

Posts at S. Nos. 7 and 11 reserved for Scheduled Castes candidates. Post at S. No. 5 reserved for Scheduled Tribes candidate. If no such suitable candidates are available, all posts are to be treated as unreserved.

1. ONE PROFESSOR IN PHYSICS, INDIAN COOPERATION MISSION, KATHMANDU, NEPAL, MINISTRY OF EXTERNAL AFFAIRS. Pay Rs. 1000—50—1500 plus special allowances as admissible in Nepal. Age 45 years and below. Qualifications essential (i) Doctorate in Physics of a recognised university. (ii) Specialisation in Nuclear Physics or in Electronics. (iii) About ten years' teaching experience of which at least three years should be at post-graduate level.

2. ONE READER IN PHYSICS, INDIAN COOPERATION MISSION, KATHMANDU, NEPAL, MINISTRY OF EXTERNAL AFFAIRS. Pay Rs. 700—40—1100 plus special allowances as admissible in Nepal. Age 45 years and below. Qualifications essential (i) Second class M.Sc. degree in Physics of a recognised university or equivalent with specialisation in Nuclear Physics or Electronics. (ii) About ten years' teaching experience of which about three years should be in post-graduate classes.

3. ONE PROFESSOR IN CHEMISTRY, TRIPURA ENGINEERING COLLEGE, TRIPURA, GOVERNMENT OF TRIPURA. Pay Rs. 1100—50—1300—60—1600. Age 45 years and below. Qualifications essential (i) At least second class Master's degree in applied Chemistry of a recognised university or equivalent. (ii) About ten years' teaching and/or research experience in a degree college up to Honours standard and/or in a university and/or in an engineering college.

4. ONE LECTURER IN ENGLISH, TRIPURA ENGINEERING COLLEGE, TRIPURA, GOVERNMENT OF TRIPURA. Pay Rs. 350—30—590—EB—30—770—40—850. Age 30 years and below. Qualifications essential (i) At least second class Master's degree in English from a recognised university or equivalent with Honours at the graduate level. (ii) Teaching experience of at least two years in a degree college or an engineering college.

5. ONE LECTURER IN MATHEMATICS, TRIPURA ENGINEERING COLLEGE, TRIPURA, GOVERNMENT OF TRIPURA. Pay Rs. 350—30—380—380—30—590—EB—30—770—40—850. Age 30 years and below. Qualifications essential (i) At least second class Master's degree in Pure Mathematics of a recognised university. (ii) About two years' teaching experience in a degree college or an engineering college.

6. ONE SENIOR INSTRUCTOR IN MECHANICAL ENGINEERING, POLYTECHNIC INSTITUTE, NARSINGARH, TRIPURA. Pay Rs. 260—10—300—15—450—25/2—500. Age 40 years and below. Qualifications essential (i) Diploma in Mechanical Engineering from a recognised institution. (ii) About three years' industrial or teaching experience.

7. ONE LECTURER IN PHYSICS, ARMY CADET COLLEGE, POONA, MINISTRY OF DEFENCE. Pay Rs. 400—30—640—40—800. Age 35 years and below. Qualifications essential (i) At least second class Master's degree in Physics from a recognised university or institution or equivalent. (ii) About four years' teaching experience in a recognised college or university or Defence Training Establishment as a Master or Assistant Master.

8. TWO DEPUTY ASSISTANT DIRECTORS (TRAINING/ENTOMOLOGY), NATIONAL MALARIA ERADICATION PROGRAMME, MINISTRY OF HEALTH & FAMILY PLANNING. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 35 years and below. Qualifications essential (i) M.Sc. degree in Entomology or Zoology with training in Entomology, of a recognised university or equivalent. (ii) About three years' teaching/research experience in Entomology with experience in the field of malaria control.

9. (a) ONE PHYSICIST FOR RADIOLOGY AND (b) ONE ASSISTANT PHYSICIST, JAWAHARLAL INSTITUTE OF POSTGRADUATE MEDICAL EDUCATION AND RESEARCH, PONDICHERRY, DIRECTORATE GENERAL OF HEALTH SERVICES. Pay For Physicist: Rs. 350—25—500—EB—30—800—EB—30—830—35—900. For Assistant Physicist: Rs. 325—25—500—30—590—EB—30—800. Age 35 years and below. Qualifications essential (i) At least second class Master's or equivalent Honour's degree in Physics of a recognised university. (ii) About two years' (for Physicist for Radiology) and one year's (for Assistant Physicist) practical training and/or experience in X-ray and electronic equipment in an X-ray department or laboratory.

10. ONE OFFICER SURVEYOR, GEOLOGICAL SURVEY OF INDIA, MINISTRY OF MINES & METALS. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 30 years and below. Qualifications essential (i) Degree with Mathematics as one of the subjects, from a recognised university. (ii) Training in all aspects of surveying.

11. ONE STATISTICAL OFFICER, DELHI ADMINISTRATION, DELHI. Pay Rs. 350—25—500—30—590—EB—30—800. Higher initial pay not admissible. Age 30 years and below. Qualifications essential (i) Master's degree in Statistics/Mathematics/Economics/Commerce (with Statistics) of a recognised university or equivalent. *OR* Degree of a recognised university with Mathematics/Statistics as a subject and two years' post-graduate training in Statistics at a recognised statistical institute. (ii) About two years' experience of statistical work involving collection, compilation and interpretation of statistical data.

12. ONE STATISTICIAN, DIRECTORATE OF FAMILY PLANNING, DELHI ADMINISTRATION, DELHI. Pay Rs. 350—25—500—30—590—EB—30—800. Age 30 years and below. Qualifications essential (i) Master's degree in Statistics/Mathematics/Economics/Commerce (with Statistics) of a recognised university. *OR* Degree of a recognised university with Mathematics/Statistics/Economics as a subject and a diploma from a recognised institution in Statistics awarded after at least two years' post-graduate training. (ii) About two years' experience of analysis and interpretation of statistical data relating to health and population control.

13. ONE SENIOR HEALTH EDUCATOR, C.H.E.B. IN THE DIRECTORATE GENERAL OF HEALTH SERVICES, NEW DELHI. Pay Rs. 675—35—850—40—1050—50—1300 (likely to be revised to Rs. 600—40—1000—EB—50—1300) plus non-practising allowance @ 50% of pay subject to a maximum of Rs. 600 p.m. Age 45 years and below. Qualifications essential (i) A medical qualification included in the First or the Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956 Holders of educational qualifications included in Part II of the Third Schedule should fulfil the conditions stipulated in Section 13(3) of the Indian Medical Council Act, 1956. (ii) Post-graduate qualification in Public Health, e.g. M.D. with Public Health, D.Sc. (Public Health), Dr.P.H., M.P.H., D.P.H., D.T.M. & H., L.P.H., D.I.H., or equivalent. (iii) At least three years' for degree holders and five years' for diploma holders standing in the profession in a responsible position connected with public health education.

14. ONE LECTURER IN PHYSICS, TRIPURA ENGINEERING COLLEGE, TRIPURA, GOVERNMENT OF TRIPURA. Pay Rs. 350—350—380—380—30—590—EB—30—770—40—850. Age 30 years and below. Qualifications essential (i) At least second class Master's degree in Physics of a recognised university with second class Honours at the graduate level. *OR* First class Master's degree in Physics of a recognised university or equivalent. (ii) About two years' teaching experience in a degree college or an engineering college.

15. THREE PROBATIONERS FOR TRAINING FOR DIPLOMA COURSE (1967-69) IN FORESTRY AT THE INDIAN FOREST COLLEGE, DEHRA DUN, FOR SUBSEQUENT APPOINTMENT AS ASSISTANT CONSERVATOR OF FORESTS, FOREST DEPARTMENT, ANDAMAN AND NICOBAR ADMINISTRATION. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900 after successful completion of training. During training (i) Stipend @ Rs. 175 p.m. (ii) Actual travelling allowances and tuition fees. Age between 19 and 24 years on 1.4.67 (Upper age limit relaxable up to 29 years for Scheduled Castes and Scheduled Tribes candidates and for trained Rangers in government service and 34 years for Scheduled Castes and Scheduled Tribes candidates of this category). Qualifications essential: At least second class degree in Natural Sciences, Mathematics, Statistics, Geology, Mechanical Engineering, Civil or Chemical Engineering, Agriculture or Economics of a recognised university or equivalent. Graduates in Pure Mathematics, Statistics or Economics must have had Biology, Physics or Chemistry as a subject in Higher Secondary/Matriculation or equivalent examination.

SPECIAL CLASS RAILWAY APPRENTICES EXAMINATION, 1967

In continuation of the Commission's advertisement No. 49 published on 3rd December, 1966 and the Notice published in the Gazette of India on 3rd December, 1966 as subsequently modified, vide Commission's Advertisement No. 52 published on 24th December, 1966, and the amendment to the Notice published in the Gazette of India on 24th December, 1966, respectively, it is notified for general information that candidates who were born earlier than 2nd January, 1948, but not earlier than 4th August, 1947, shall also be eligible for admission to this examination. Closing date for receipt of applications from such candidates only extended up to 13th February, 1967 (27th February, 1967 for those residing abroad and in Andaman and Nicobar Islands). All other conditions remain unchanged.

DA X (42)/66

Printed and Published for Nageswara Rao Estates Private Ltd by B. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada. B. Editor Sambhu Prasad Phon Vijayawada: 5667 & 5220.

సైన్యంలో చీలికలు సృష్టించేందుకు అతివాద కమ్యూనిస్టుపార్టీ యత్నం

ప్రధాని ఆరోపణ: దక్షిణాది రాష్ట్రాలలో కాంగ్రెస్‌కు విజయం తప్పదని స్పష్టీకరణ

కాలికట్ జనవరి 14:

"మన సైన్యంలో కూడా చీలికలు సృష్టించాలని ప్రయత్నిస్తున్నట్లు అతివాద కమ్యూనిస్టు పార్టీపై ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు ఆరోపించారు ఆ పార్టీ ఎన్నికల ప్రణాళికను బట్టి యీ విషయం తెలిసిందని శ్రీమతి గాంధి అన్నారు.

ఉత్తర మలబార్‌లోని రాష్ట్రపురంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో శ్రీమతి గాంధి మాట్లాడుతూ, సైన్యం అధికారులు, జవాన్లకు మధ్య విభేదాలు సృష్టించాలని ఏదైనా ప్రయత్నించడం అత్యంత ప్రమాదకరమని అన్నారు.

రాష్ట్రాల స్వతంత్ర ప్రతిపత్తికి ఎలాంటి భంగమూ లేకుండా జరిగియున్న కేంద్ర ప్రభుత్వం కావాలని ప్రధాని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాల కార్యకలాపాలను సమన్వయం చేస్తూ, రాష్ట్రాల వివిధ మనుష్యులను జాతీయ దృక్పథంలో చూసేందుకు పటిష్టమైన కేంద్రం ముఖ్యమన్నారు. దేశాన్ని ముక్కలు ముక్కలుగా కోస్తే దేశం సుస్థిరతను కాపాడలేమన్నారు.

ప్రధాని తన పర్యటన రెండవ రోజు కన్నూర్, తెల్లిచెర్రి, కాలికట్ మున్సిపల్ పట్టణాల జహిరంగ సభలలో మాట్లాడారు.

వివిధ ప్రాంతాలలోను ప్రధానికి ఘనమైన స్వాగతం లభించింది.

తెల్లిచెర్రి పార్లమెంటరీ నియోజక వర్గం నుంచి టిబెర్డ్ సెషన్స్ జడ్జీ శ్రీ సి. కె. అహ్మద్ కాంగ్రెస్‌తరపున పోటీ చేస్తున్నారు.

కేంద్రానికీ, రాష్ట్రాలకు మధ్య విభేదాలు సృష్టించాలని కొన్ని ప్రతిపక్షాలు కావాలని ప్రయత్నించాయని కూడా శ్రీమతి గాంధి ఆరోపించారు. కేరళ వంటి కొన్ని రాష్ట్రాల పట్ల కేంద్రం నిర్లక్ష్యంగా ఉన్నదన్న ఆరోపణను ఆమె ఖండించారు. ఏ రాష్ట్రాన్ని కార్యాచరణలో సమస్యలున్నాయని, అన్ని రాష్ట్రాలూ ఒక విధమైన ఆర్థిక స్థాయికి రావడానికి కొంత కాలం పడుతుందని అన్నారు. లక్ష్యాలను తొలగించడానికి తమకు శక్తి ఉన్నంత వరకు చేస్తున్నామన్నారు.

విదేశాల సహాయం ఎదుర్కొనడంలో సైనిక దళాలు అద్భుతంగా వ్యవహరించాయని శ్లాఘిస్తూ ప్రధాని యిలా అన్నారు: "సైన్యంలో చీలికలు తీసుకు రావడానికి చూడడం విచారకరం. క్రమ శిక్షణలో ఉన్న వృత్తి సైన్యం పని చేయగలదు. ఆ క్రమ శిక్షణ పోతే, ఎంత ధైర్య సాహసాలున్నా, ఆ సైన్యం విదేశాల దాడిని విజయవంతంగా ఎదుర్కోలేదు.

ప్రభుత్వ తప్పుడు విధానాలే దేశ ప్రస్తుత పరిస్థితికి కారణమన్న ప్రతిపక్షాల ఆరోపణలను ఆమె ఖండించారు. జనాభాతో పాటు ప్రజల అవసరాలు కూడా పెరగడం యిందుకు కారణమని, తాత్కాలికంగా వచ్చే చిక్కులను ప్రక్కకు నెట్టి, సంఘంగా గడుపుదామనుకుంటే, జాతి భవిష్యత్తుకే దెబ్బ అన్నారు. కాంగ్రెసు ప్రగతివాదులు తప్పు చేసినా యింకా ఎక్కువ అభివృద్ధిని, సుస్థిరతను తేగలిగేది యీ పార్టీ ఒక్కటే అన్నారు.

కాంగ్రెస్‌కు కేరళలో అనుకూల పరిస్థితి

ఇదివరలోనున్న వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్‌కు కేరళలో అనుకూల వాతావరణం ఎక్కువగా ఉన్నదని కాలికట్‌లో ఎన్నికల ప్రజలను కోరుతూ, ప్రజాసామ్యంలో అభివృద్ధి మందంగా సాగినా, భారత దేశం తప్పనిసరిగా నిలదొక్కుకోవలసిన పరిస్థితి వస్తుందని ప్రధాని అన్నారు.

కేరళలో కమ్యూనిజంతో అతివాద కమ్యూనిస్టు పార్టీ పెత్తనాన్ని వ్యాప్తిచేస్తూ ఒక రాష్ట్రంలో కమ్యూనిస్టులు చొచ్చి పరిపాలించడం, ఇతర ప్రాంతాలలో వారు చేసేది దీనికి పూర్తిగా వ్యతిరేకం అని దీని వల్ల స్పష్టమైందన్నారు.

ఆంధ్ర, మద్రాసు, కేరళ రాష్ట్రాలలో కాంగ్రెస్ తిరిగి అధికారంలోనికి రాగలదని యీ రాష్ట్రాలలో తమ సహచరులు అనుభవంగా ప్రధాని చెప్పారు.

కేరళ ప్రజలకు ప్రధాని సందేశం

వివిధ మనుష్యులను స్థానిక దృక్పథంతో గాక జాతీయ దృక్పథంలో పరిశీలించ వలసిందని కేరళ ప్రజలను ప్రధాని కోరారు. కేరళ ప్రజలకు ఆమె మంచి పనులకు శుభాకాంక్షలు తెలుపుతూ, అంతా సమైక్యంగా ఉండాలన్నారు.

పర్యటన ప్రభావం

కేరళలో ప్రధాన మంత్రి ఎన్నికల పర్యటన వల్ల కాంగ్రెస్‌కు కొన్ని నియోజక వర్గాలలో అయినా మంచి ఆశను కలిగించిందని ప్రదేశ్ కాంగ్రెస్ వర్గాల వారు అన్నారు.

కమ్యూనిస్టు మిస్లింలీగ్ పార్టీలకు బలియైన ప్రాంతాలలో కూడా ప్రధాని పర్యటించారు.

క్రిందటి మధ్యంతర ఎన్నికలలో కన్నా ఎక్కువ వోట్లు పొంద గలమని కాంగ్రెస్ వారులు భావిస్తున్నారని ప్రధాని పర్యటనపై పి. టి. ఐ. ప్రత్యేక విలేఖరి వ్యాఖ్యానించారు.

కన్నూర్, కాలికట్, పాల్‌ఘాట్ జిల్లాలలో కాంగ్రెస్ అదనపు సీట్లను పొంద గలదని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అజ్రహోం అన్నారు.

ఐక్య సంఘటనలో గల ఏడు పార్టీలలో విభిన్నాభిప్రాయాల వల్ల వారి అభ్యర్థులు కొన్ని ప్రాంతాలలో దెబ్బతింటారని కాంగ్రెస్ వర్గాల వారు భావిస్తున్నారు.

ప్రధాని పర్యటనలో కొన్ని ప్రాంతాలలో ఎస్. జి. వోల నినాదాలు వినబడ్డాయి. ఎలాంటి సంఘటనా జరగలేదు.

పాల్ఘాట్, తిరువిశాయిల్లలో రెండు పెద్ద బహిరంగ సభలలో ప్రధాని మాట్లాడారు.

శ్రీ నంబూద్రిపాద్ పోటీ చేస్తున్న పట్టాంబి అసెంబ్లీ నియోజక వర్గం నుంచి ఆమె ప్రచారం చేస్తూ, ఒక పోలు సభలో మాట్లాడారు.

పాల్ఘాట్ సభలో ప్రధాని మాట్లాడుతూ ప్రజలు తమకు బయటి వారి పరిశోధనా సంపర్కాలు చేసి, దారిద్ర్య నిర్మూలనకు పరిశ్రమలకు, వ్యవసాయ రంగాలలో ఎంతో కృషి చేయాలని అన్నారు.

ఎస్. జి. వోల సమ్మెను ప్రధాని విమర్శిస్తూ, టీచర్, తూర్పు ఉత్తర ప్రదేశ్‌లలో నిర్దిష్ట కాలపు పరిస్థితిని సమర్థించారు.

ఇదివరలో జరుగుతున్న సంఘటనల దృష్ట్యా జాగ్రత్తగా వ్యవహరించాలని ప్రధాని అన్నారు.

** క్రీడా రంగం **

మద్రాసు టెస్టు: 194/4 లంచ్ స్కోరు: కన్హాయ్ 51 నాటౌట్

మద్రాసు, జనవరి 15: నేటి లంచ్‌విరామ సమయానికి వెస్టిండీస్ జట్టు భారత తొలి ఇన్నింగ్స్ 404 పరుగులకు జవాబుగా 4 వికెట్లు పోగొట్టి 194 పరుగులు చేశారు. నేడు మూడవ రోజు మూడవ రోజు.

ప్రస్తుత చేతిలో నడి తప్పించుకున్న కన్హాయి 51 పరుగులు చేసి యింకా ఆడుతూ వున్నాడు. బుచ్చర్ ఏమీ స్కోరు చేయకుండా పడిపోడం నేటి విశేషం.

హంట్ 49, బైనో 48, కన్హాయి 51 (అవుట్ కాలేదు) బుచ్చర్ డక్, ఆల్లాయిడ్ 38. పాతే ఎక్స్‌ట్రాలు 8. మొత్తం 194 పరుగులు.

నేటి ఉదయం చిన్నవాన కురిసి భారత్ స్పిన్నర్‌లకు గొప్ప ఆనందాన్ని గుర్చింది.

ఆపరువులో అబ్రహాంసింగ్ (సర్వీసు) ఫ్రాంసిసురాజ (రైల్వే)లు సాధించారు.

అయితే రెండుజట్లమధ్య న్యాయ నిర్ణేతలకు సరబంధించి వివాదం చెలరేగడంతో నినాదాలు, గందరగోళం మధ్య నేటి ఉదయం కార్యక్రమం అరగంటసేపు నిలిచిపోయింది.

"స్నాచ్" బరువు ఎత్తడం పోటీలోనే రైల్వేజట్టుకు చెందినవారు జడ్జీలను మార్చు చేయాలని, కాదు అని సర్వీసు జట్టువారు నినాదాలతో గోల జరిగింది.

చివరికి మధ్యస్థులు జడ్జీలను బదిలాయించారు. "క్లీన్ అండు జర్క్" బరువు ఎత్తే పోటీ పూర్తి అయింది. విజేతలకు బహుమతులు పంచబడ్డాయి.

శ్రీ యం. వి. రాయ్ "స్నాచ్", "క్లీన్ అండు జెర్క్" పోటీలలో కూడా ఉత్తమముడుగావచ్చాడు. 22½ పవుసులు, 300 పవుసులు ఆపరువులో అతను ఎత్తి ప్రథముడుగా వచ్చాడు.

—:o:—

తూర్పు గోదావరి మిల్లర్ల కొత్త లెవీ

పౌర సరఫరా కమీషనర్ తిరస్కృత: తిరిగి ఆందోళన సాగే అవకాశం

రాజమండ్రి, జనవరి 13: రైస్ మిల్లర్ల మీద విధించే లెవీకి సంబంధించిన జిల్లా కలెక్టరుకు, మిల్లర్ల సంఘం ప్రతినిధులకు మధ్య కుదిరిన రాజీ పరిష్కారాన్ని, ఏ విధంగానూ ఆమోదించుటకు వీలులేదని, ఆహార వాణిజ్య సంస్థకు 50 శాతం బియ్యం మిల్లర్లు ఇచ్చి తంగా విడుదల ఇవ్వవలెనని, పౌర సంబంధాల కమీషనర్ శ్రీ గ్విన్ ధనలేశ్వరం రహదారి బంగాలో తమలో చెప్పినారని మిల్లర్ల సంఘం కార్యదర్శి శ్రీ భాస్కరశర్మ నేడు తెలియజేశారు.

అందువల్ల, మిల్లర్లు తమ కోరికలు తీరు వరకు, లేదా కనీసం ఈ నెల 11వ తేదీన కుదిరిన ఒప్పందం అంశాలకు హామీ లభించేంత వరకు, ఆందోళన ఉద్యమం కొనసాగించడానికి నిశ్చయించి జరుగబోవుచున్నట్లు తయారు చెప్పారు.

జిల్లా కలెక్టరు శ్రీ అనదుల్లాసూబాద్, శ్రీ ఉండవల్లి సత్యనారాయణ (ఎం.ఎల్.సి.), శ్రీ భాస్కరశర్మ ఈ నెల 11వ తేదీన ఒక అంగీకారానికి వచ్చి ఆహార వాణిజ్య సంస్థకు 30 శాతం, జిల్లాకలెక్టరుకు 40 శాతం, విశాఖ జిల్లాకు మిల్లగు—డీలరు ప్రాతిపదికనా 30 శాతం బియ్యం డెలివరీ ఇవ్వడానికి, ఆందోళన విరమణకు అంగీకారం కుదిరిన విషయం చదువరులకు విదితమే.

—:o:—

సమ్మెలో పాల్గొనుటకు వైద్య ఉద్యోగుల యూనియన్ నిర్ణయం

ప్రధాన కార్యదర్శి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 14: ఆంధ్ర ప్రదేశ్ వైద్య ఉద్యోగుల యూనియన్ సంయుక్త కార్యాచరణ సమితిలో చేరిందనీ, జనవరి 24 వ తేదీనుంచి జరుపుటకు నిర్ణయించిన సమ్మెలో పాల్గొనుటకు నిర్ణయించిందనీ, యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. గురునమూర్తి నేడు ఇక్కడ పేర్కొన్నారు.

అందరు ప్రభుత్వోద్యోగులతోపాటు 19 తేదీ ప్రదర్శనలో పాల్గొనవలసిందని, 24 నుంచి సమ్మెకు సిద్ధం కావాలని రాష్ట్ర వైద్య ఉద్యోగులందరకూ ఆయన విజ్ఞప్తి చేశారు.

ఐక్యసంఘటన గెలిస్తే ప్రభుత్వ స్థాపనకు అనుమతి

కేరళ ప్రజలకు ప్రధాని హామీ

తిరువేంద్రం, జనవరి 13: కాంగ్రెసేతర, ఐక్య సంఘటన సమక్ష వచ్చే ఎన్నికలలో గెలుపొందినట్లయితే ప్రభుత్వస్థాపనకు అనుమతించడం జరుగుతుందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు కేరళ ప్రజలకు హామీ ఇచ్చారు.

శ్రీమతి గాంధి ఇక్కడ పత్రికా విలేఖరులు గ్రూప్లలో మాట్లాడుతూ ఐక్యసంఘటన కనుక ఎన్నికలలో గెలిచినట్లయితే ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించబోవు భయానికి ఎట్టి ఆధారంలేదని అన్నారు.

ప్రభుత్వం స్థాపనకు ఐక్యసంఘటనకు అనుమతి ఇస్తుందా "క్షేమకరమా" అని ప్రశ్నించగా, క్షేమం, క్షేమం కాకపోవడం అన్నది ప్రశ్నకాదని, అది క్షేమకరమా? అన్న విషయం నిర్ణయించవలసినది వోటర్లు అని ప్రధాని చెప్పారు.

వైయిట్ లిఫ్టింగ్ పోటీలు

లైట్ వెయిట్‌లో సర్వీసెస్ గెలుపు

జడ్జీల మార్పుకై నినాదాల అరగంట పోటీకి అటంకం

విజయవాడ, జనవరి 15. 765 పవుండ బరువునెత్తి సర్వీసెస్‌జట్టుకు చెందిన శ్రీ యస్. బి. రాయ్ నేడు "లైట్ వైయిట్" బరువు నెత్తడంలో ఛాంపియన్ షిప్ గెల్చుకున్నాడు.

ఇక్కడ జరుగుతున్న 19 వ జాతీయ "వైయిట్ లిఫ్టింగ్" పోటీలలో నేటి ప్రథమం రాయ్ తర్వాత రెండు స్థానాలను

తాష్కెంట్ ఒప్పందం అమలు పట్ల పాక్ ఉపేక్షా వైఖరి

రష్యా ప్రధాని కోసిగిన్‌కు భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సందేశంలో వివరణ

న్యూఢిల్లీ, జనవరి 14 తాష్కెంట్ ఒప్పందాన్నిజయప్రదం చేయడంలోగాని తాష్కెంట్ సమస్యపట్ల పెంపొందించ జేయడంలోగాక భారతకు పాకిస్తాన్ ప్రత్యాహ జనకమైన సహకారం అందించటంలేదన్న విషయాన్ని భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి రష్యా ప్రధాని శ్రీ కోసిగిన్‌కు పంపిన తాష్కెంట్ దినోత్సవ సందేశంలో స్పష్టం చేశారు.

"ఇదివరకే భారతదేశం చిన్నసార్లు ఏకపక్ష నిర్ణయం గానే తాష్కెంట్ ఒప్పందం జరిగింది. పాక్ భారత్‌ల మధ్య యుద్ధ పూర్వపు శాంతిస్థితి నిర్వహణానికై అనేక చర్యలు తీసుకున్నది" అని శ్రీమతి గాంధి తమ ప్రత్యేక సందేశంలో రష్యా ప్రధానికి వివరించారు.

ఒప్పందం తాష్కెంట్ ఒప్పందం జరగడానికి రష్యా చేసిన కృషిని ప్రత్యేకించి శ్రీ కోసిగిన్ ఘనతను తమ సందేశంలో శ్లాఘించారు.

తాష్కెంట్ ఒప్పందం ప్రపంచ చరిత్రలోనే ఒక పైలురాయి వంటిదనిఆమె పేర్కొన్నారు.

భారత్ తాష్కెంట్ ఒప్పందాన్ని అమలు రంగంలోనికి యిడ్చడం కూడా తీవ్రమైన కృషి చేస్తుందని ఆమె ఉద్ఘాటించారు.

ఎన్నికల కరపత్రాలు

ప్రభుత్వ నిబంధనలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 14: వచ్చే ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు ప్రచారం నిమిత్తం కరపత్రాలు, పోస్టర్లు మొదలైనవి అచ్చు చేయటంపై ప్రభుత్వం కొన్ని ఆంక్షలు విధించింది.

ప్రజాప్రతినిధిచట్టం 1951 ప్రకారం, ఎన్నికల కరపత్రంగాని, పోస్టరు మొదలైనవి గాని అచ్చు చేయించదలచిన వారు, ముద్రాపకుడు ప్రచురణకర్త పేరూ అని గుర్తింపు ప్రకటన సంతకంచేసి, లాయరు పరిగి వున్న ఇద్దరు సాక్షులచే సంతకాలు చేయించి ఇవ్వాలని పుంటుంది. ఇట్టి గుర్తింపుప్రకటన లేనిచో ముద్రాపకులు, అట్టి కరపత్రాల ముద్రణకు ఒప్పుకోకూడదు.

అట్టి కరపత్రాలు, పోస్టర్లు మొదలైనవాటిపై ముద్రాపకుడు, ప్రచురణకర్త పేర్లు చిరునామాలు ముద్రించబడి వుండాలి.

ఈ చట్టబద్ధమైన నిబంధనలను ఉల్లంఘించినవారికి 6 నెలలవరకు జైలుశిక్ష లేక రు. 2 వేలు జరిమానా లేక జైలుశిక్ష, జరిమానా రెండూ విధించబడుతుంది.